teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 346 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 8 మే 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై ఫిర్యాదు

టోపీలు, గడ్డాలు, కుర్తాలు ఉగ్రవాదులతో ముడి పెట్టడం సరైంది కాదు
పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ద్వేషపూరితంగా ఉన్నాయ్
ఉగ్రవాదులపై వ్యాఖ్యలకు స్పందించిన ముస్లిం సోదరులు



04





# భారత్ ఆపరేషన్ సిందూర్

### సెలవులో ఉన్న బలగాలను వెంటనే విధులకు రప్పించాలి




ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయిన ఘటనకు ప్రతిస్పందనగా కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్ ఉగ్రమూకలు సృష్టించిన హత్యాకాండకు తగిన సమాధానమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రతినిధి మాట్లాడుతూ, "పౌరులపై జరిగిన ఈ దారుణమైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రవాదులకు వారి చర్యల యొక్క పరిణామాలు ఏమిటో తెలియజేస్తాం. దేశ సార్వభౌమత్వాన్ని, ప్రజల భద్రతను కాపాడటానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది" అని అన్నారు. 'ఆపరేషన్ సిందూర్' యొక్క వివరాలను ప్రభుత్వం గోప్యంగా ఉంచినప్పటికీ, ఇది ఉగ్రవాద సంస్థలను లక్ష్యంగా చేసుకుని భద్రతా బలగాలు చేపడుతున్న సమగ్ర చర్య అని తెలుస్తోంది.




## ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో బలగాల సెలవులు రద్దు

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశాలు జారీ
ఉగ్రమూక హత్యాకాండకు సమాధానమే ఆపరేషన్ సిందూర్
త్రివిధ దళాలు జరిపిన ఆపరేషన్ "సిందూర్" విజయవంతం
భారత్ మెరుపు దాడుల పట్ల యావత్ దేశమంతా హర్షం
పాక్ కు తగిన బుద్ధి చెప్పారంటూ సంబరాల్లో దేశ ప్రజలు

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పారా మిలటరీ బలగాల సెలవులన్నిటినీ రద్దు చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. సెలవులో ఉన్న బలగాలను వెంటనే విధులకు రప్పించాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు. సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ సహా అన్ని పారామిలిటరీ బలగాల అధిపతులకు అమిత్ షా స్వయంగా ఫోన్ చేసి ఆదేశించారు. తక్షణమే అందరూ తమతమ విధులకు హాజరు కావాలని సూచించారు.



# కర్రెగుట్టల్లో రక్తపుటేరులు

ఎన్ కౌంటర్లో 26 మంది మావోయిస్టులు మృతి
మావోయిస్టు అగ్రనాయకుల కోసం అన్వేషణ ముమ్మరం

తెలంగాణ బ్యూరో, మే 07 (తీన్మార్ న్యూస్): ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లా కర్రెగుట్టల్లో రక్తపుటేరులు పారుతున్నాయి. మావోయిస్టు అగ్రనేతలు అక్కడే ఉన్నారని 10 వేల మందికి పైగా భద్రతా బలగాలు గత 20 రోజులుగా సెర్చ్ ఆపరేషన్

మిగతా 2 లో

# అత్యవసర పరిస్థితులపై ప్రజలకు అవగాహన

### తెలుగు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించిన డిఫెన్స్ బృందాలు
### పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, డిఫెన్స్, ఫైర్ సిబ్బంది

హైదరాబాద్, మే 07 (తీన్మార్ న్యూస్): కేంద్ర హెూంశాఖ ఆదేశాల మేరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్ నిర్వహించాయి డిఫెన్స్ బృందాలు. కాగా తెలంగాణలోని హైదరాబాద్ లోని 4 ప్రాంతాల్లో ఈ మాక్ డ్రిల్ ముగిసింది. ఆపరేషన్ అభ్యాస్ పేరుతో నిర్వహించిన ఈ డ్రిల్ లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, డిఫెన్స్, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు. సాయంత్రం 4 గంటలకు జీహెచ్ఎంసీ లోని పలు ప్రాంతాలతోపాటు, హైదరాబాద్ లోని ప్రధాన జంక్షన్లలో డ్రిల్ సైరన్

మిగతా 2 లో





## అనధికారికంగా నివసిస్తున్న వారిని అదుపులోకి తీసుకోవాలి

### ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో రాజకీయాలకు తావులేదు

02

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాఖ్యలు
అత్యవసర విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష
అత్యవసర సర్వీస్ ఉద్యోగుల సెలవులు రద్దు




02

## బుద్ధభవన్ పక్కనే హైడ్రా పోలీసు స్టేషన్ ఏర్పాటు

సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభం
ఆక్రమణదారుల ఆటలు కట్టడికి అధికారికంగా హైడ్రా సిద్ధం

## గిరిజన గురుకులాల సొసైటీకి దక్కిన స్కోచ్ అవార్డు

సెక్రెటరీ, ఇతర అధికారులను అభినందించిన మంత్రి సీతక్క



02



## కేంద్ర జల సంఘం ఛైర్మన్ తో మంత్రి ఉత్తమ్ భేటీ

తెలంగాణలోని పలు ప్రాజెక్టులపై జరిగిన చర్చ

తెలంగాణ బ్యూరో, మే 07 (తీన్మార్ న్యూస్): కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఛైర్మన్ అతుల్ జైన్‌తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో

మిగతా 2 లో



## అంతర్జాతీయ దృష్టిని ఆకర్షిస్తోన్న హైదరాబాద్

నగరానికి చేరుకున్న 51 దేశాల అందాల ప్రదినిధులు
ప్రత్యేక ఆకర్షణగా మారిన శంషాబాద్ ఎయిర్పోర్ట్

హైదరాబాద్, మే 07 (తీన్మార్ న్యూస్): ప్రతిష్టాత్మకమైన మిస్ వరల్డ్ పోటీలకు హెూస్టింగ్ చేసే అరుదైన గౌరవాన్ని పొందిన హైదరాబాద్ ఇప్పుడు అంతర్జాతీయ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటికే 51 దేశాలకు చెందిన అందాల ప్రదినిధులు నగరానికి చేరుకున్నారు. ఈ వేడుకల్లో

మిగతా 2 లో


## ఆపరేషన్ "సిందూర్" విజయవంతం

ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పారంటూ ప్రశంసలు
తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్



04

## రాష్ట్ర ప్రజలకు వాతావరణ శాఖ బిగ్ అలర్ట్



వారం రోజుల పాటు వర్షాలు పడే అవకాశం
ఐఎండీ హైదరాబాద్ సెంటర్ సూచనలు

హైదరాబాద్, మే 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వాతావరణ శాఖ బిగ్ అలర్ట్ జారీ చేసింది. ఈ వారం

మిగతా 2 లో

# హాస్టల్స్ జాయింట్ డైరెక్టర్లుగా డా.ఎం.కృష్ణ సుమంత్, డా.కే. నాగేశ్వర్ రావు

### నియామక పత్రాలు అందజేసిన వీసి, హాస్టల్స్ డైరెక్టర్

### అభినందనలు తెలిపిన విభాగాధిపతులు, విద్యార్థులు



హనుమకొండ కేయు, మే 07 (తీన్మార్ న్యూస్): కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రతిష్టాత్మక అంబేద్కర్ గణపతి దేవ హాస్టల్స్‌కు జాయింట్ డైరెక్టర్లను నియమించారు. టూరిజం శాఖకు చెందిన డా. ఎం. మామిళ్లపల్లి కృష్ణ సుమంత్ మరియు డా. కొత్తపల్లి నాగేశ్వర్ రావులను ఈ పదవులకు రిజిస్ట్రార్ బుధవారం నియమించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి మరియు హాస్టల్స్ డైరెక్టర్ డాక్టర్ పి. రాజ్‌కుమార్ చేతుల మీదుగా నూతన జాయింట్ డైరెక్టర్లు అధికారిక నియామక పత్రాలను అందుకున్నారు. డా. ఎం. మామిళ్లపల్లి కృష్ణ సుమంత్ మరియు డా. కొత్తపల్లి నాగేశ్వర్ రావుల నియామకం పట్ల సంబంధిత విభాగాధిపతులు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. వారు నూతన జాయింట్ డైరెక్టర్లకు అభినందనలు తెలియజేస్తూ, హాస్టల్ విద్యార్థుల సంక్షేమానికి వారు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా నియమితులైన జాయింట్ డైరెక్టర్లు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని విశ్వవిద్యాలయ అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కర్రెగుట్టల్లో రక్తపుటేరులు




మొదటి పేజీ తరువాయి

కొనసాగిస్తున్నాయి. బుధవారం ఊసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఎన్ కౌంటర్ లో 26 మంది మావోయిస్టులు మృతి చెందడంతో భద్రతా బలగాలు పెద్ద విజయం సాధించాయి. సైనికులు ఇప్పటివరకు రెండు కొండలను స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టు అగ్ర నాయకుల కోసం అన్వేషణ ముమ్మరం చేశారు. భద్రతా దళాలు కర్రె గుట్టలోని కొండలను అన్ని వైపుల నుండి చుట్టుముట్టడం ద్వారా ప్రణాళికాబద్ధమైన ఆపరేషన్‌ను ప్రారంభించాయి. సైనికులు త్వరలో మూడవ కొండను కూడా స్వాధీనం చేసుకునే దిశగా ఆపరేషన్ ఆపరేషన్ కొనసాగుతోంది. గత వారం, వైమానిక దళ హెలికాప్టర్ సహాయంతో, భద్రతా దళాలను ధోబే కొండలపైకి దింపడంతో అక్కడి నుండే కర్రె గుట్ట ఆపరేషన్ ప్రారంభమైంది. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, అగ్ర నక్సలైట్ నాయకులు కర్రె గుట్ట కొండలలో దాక్కున్నారని వారిని పట్టుకోవడంతో ఈ ఆపరేషన్ ముగుస్తుందని భావిస్తున్నారు. కర్రెగుట్ట కొండలు దట్టమైన అడవులు, గుహలు కారణంగా చాలా కాలంగా నక్సలైట్లకు నిలయంగా ఉంది. ఈ ప్రాంతం చాలా సంక్లిష్టమైనది, ఇక్కడ దాగిన మావోలను కనుగొనడం చాలా కష్టం. ఈ కారణంగానే నక్సలైట్లు నెలల తరబడి ఇక్కడ నిత్యావసరాలు, నీటిని నిల్వ చేసి, సురక్షితమైన రహస్య స్థావరం గా మార్చుకున్నారు.ఈ ఆపరేషన్ కారణంగా, ఇప్పటివరకు సైనికులు నక్సల్స్ ఆక్రమించిన మూడు కొండలలో రెండింటిని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. చివరి కొండపై చర్య కూడా ఇప్పుడు చివరి దశలో ఉంది. అగ్ర నక్సలైట్ నాయకులు సైనికులకు పట్టుబడతారా లేదా వారు అడవులను ఆసరాగా చేసుకుని తప్పించుకుంటారా? అనే ఆలోచనతో బలగాలు ఐదు బేస్ క్యాంపులను ఏర్పాటు చేసుకుని సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. ఎన్కౌంటర్ ప్రాంతంలో మావోయిస్టు మృతదేహాలతో పాటు పెద్ద ఎత్తున ఆయుధాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని బస్తర్ రేంజ్ ఐ జి సుందర రాజ్, సిఆర్పిఎఫ్ ఐజి రాకేష్ అగర్వాల్ తెలిపారు.


## కేంద్ర జల సంఘం చైర్మన్‌తో మంత్రి ఉత్తమ్ భేటీ



మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మేడిగడ్డ, సమ్మక్క, సారక్క, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులపై చర్చించారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణపై చర్చించారు. అదే సమయంలో సమ్మక్క, సారక్క, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు నీటి కేటాయింపుల అంశాన్ని సైతం భేటీలో ప్రస్తావించారు. కృష్ణానది పై పలు చోట్ల టెలిమెట్రి పరికరాలు ఏర్పాటు అంశాన్ని కూడా చర్చించారు. అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీ లను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్ లోపాలు ఉన్నాయని ఎన్ డి ఎస్ ఏ నివేదిక స్పష్టం చేసింది. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ప్రాజెక్ట్ పునరుద్ధరణ ఎలా చేయాలని మార్గాలు అన్వేషిస్తున్నాం. డీపీఆర్ లో చూపెట్టిన స్థలం వేరు. ఒక ప్రాంతంలో కడతామని మరో ప్రాంతంలో మేడిగడ్డ కట్టారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజ్ ల విషయంలో సిడబ్ల్యుసి సంప్రదింపులతో ముందుకు వెళ్లాలని ఎన్డీఎస్సే సూచించింది. పాడైపోయిన మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజ్ లను ఎలా ముందుకెళ్లాలనిపై చర్చించా. తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు కడతాం. సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టిఎంసిల నీటి కేటాయింపులు వేగంగా జరపాలని కోరారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకి 90 టీఎంసీలు కోరుతున్నాం. వాటిలో తక్షణమే 45 టీఎంసీలు కేటాయించాలని విజ్ఞప్తి చేశాను. అక్రమ నీటి తరలింపుకు చెక్ పెట్టేందుకు టెలిమెట్రీ పెట్టాలని కోరాం. పోలవరం బ్యాక్ వాటర్ తో ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంది. దానికి రిటెన్షన్ వాల్ ను నిర్మించాలని అడిగాం అని ఉత్తమ్ తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్




న్యూ ఢిల్లీ, మే 06 (తీన్మార్ న్యూస్): ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పారా మిలటరీ బలగాల సెలవులన్నింటినీ రద్దు చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. సెలవులో ఉన్న బలగాలను వెంటనే విధులకు రప్పించాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు. సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ సహా అన్ని పారామిలిటరీ బలగాల అధిపతులకు అమిత్ షా స్వయంగా ఫోన్ చేసి ఆదేశించారు. తక్షణమే అందరూ తమతమ విధులకు హాజరు కావాలని సూచించారు. అలాగే జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లాకు కూడా అమిత్ షా కాల్ చేసి మాట్లాడారు. సరిహద్దుల్లో భద్రతపై ఆయన ఆరా తీశారు. ప్రజలకోసం అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆపరేషన్ సిందూర్ పై %శ% వేదికగా స్పందించిన అమిత్ షా ఉగ్రమూక సృష్టించిన హత్యాకాండకు సమాధానమే ఆపరేషన్ సిందూర్ అని పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నామన్నారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా పెకలిస్తామని హెచ్చరించారు. మరోవైపు భారత్ మెరుపు దాడుల పట్ల యావత్ దేశమంతా హర్షం వ్యక్తం చేస్తోంది. పాక్ కు తగిన బుద్ధి చెప్పారంటూ సంబరాలు చేసుకుంటున్నారు.

**ఆపరేషన్ సిందూర్ జరిగిన విధానం పరిశీలిద్దాం..**

పహల్గామ్ ఉగ్రదాడికి బదులుగా.. పాకిస్తాన్‌పై, ఆ దేశంలో ఆశ్రయం పొందుతున్న ఉగ్రమూకలపై ప్రతీకారం తీర్చుకునేందుకు భారత త్రివిధ దళాలు.. బుధవారం తెల్లవారుజామున జరిపిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయింది. అర్ధరాత్రి పూట కేవలం 25 నిమిషాల్లోనే భారత దళాలు పనిపూర్తి చేశాయి. టార్గెట్ ఫిక్స్ చేసుకున్న 9 ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేశాయి. ఈ దాడుల్లో 70 మంది ఉగ్రవాదులు హతం కాగా.. పదుల సంఖ్యలో గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. ఇక ఆపరేషన్ సిందూర్ జరిగిన విధానం పరిశీలిద్దాం.. భారత త్రివిధ దళాలు ఎయిర్‌ఫోర్స్, నేవీ, ఆర్మీ సంయుక్తంగా పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్‌పై ఇవాళ తెల్లవారుజామున దాడులకు దిగాయి. అంతా గాఢనిద్రలో ఉండగా.. అర్ధరాత్రి వేళ మెరుపు దాడులతో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తోపాటు పాక్ భూభాగంలో ఉన్న ఉగ్రమూకల స్థావరాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. అసలేం జరుగుతుందో తెలియక పాక్ మొత్తం షాక్‌లో ఉండిపోయింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలే లక్ష్యంగా ఈ దాడులు చేశాయి. అయితే కేవలం 25 నిమిషాల్లోనే త్రివిధ దళాలు ఈ 9 స్థావరాలను నేలమట్టం చేసినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా ఈ ఆపరేషన్ సిందూర్‌లో కీలక ఉగ్రవాద సంస్థలైన లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి కీలకమైన మౌలిక సదుపాయాలపై దాడి చేశారు. ఈ ఆపరేషన్ సిందూర్ బుధవారం తెల్లవారుజామున 1.05 గంటల నుంచి 1.30 గంటల మధ్య పూర్తి చేశారు. ఇక ఈ ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన పూర్తి వివరాలను మధ్యాహ్నం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ తెలిపారు. అయితే భారత్‌పై మరిన్ని దాడులు జరగబోతున్నాయని నిఘా వర్గాలు సూచించాయని.. అందువల్ల వాటిని అడ్డుకునేందుకు ఉగ్రవాదాన్ని నిరోధించడానికి ప్రతిస్పందించే హక్కును భారత్ వినియోగించుకుందని విక్రమ్ మిస్రీ తేల్చి చెప్పారు. భారత్ తీసుకున్న చర్యలు కచ్చితమైనవి, పరిస్థితిని మరింత దిగజార్చేవి కావని.. సమయానుకూలంగా, బాధ్యతాయుతంగా చేసినవని స్పష్టం చేశారు. కేవలం ఉగ్రవాదుల మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడంపైనే భారత త్రివిధ దళాలు దృష్టి సారించాయని తెలిపారు.

## అనధికారికంగా నివసిస్తున్న వారిని అదుపులోకి తీసుకోవాలి



హైదరాబాద్, మే 07 (తీన్మార్ న్యూస్): పహెల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో రాజకీయాలకు తావు లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్ మెంట్, ఇతర సంబంధిత వివిధ విభాగాల ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. అత్యవసర సర్వీస్ లు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తూ ఈ సమావేశంలో సీఎం నిర్ణయం తీసుకున్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు.

**విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలి:**

ఉద్యోగులు, మంత్రులందరూ అందుబాటులో ఉండాలని సీఎం ఆదేశించారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర మెడిసిన్, ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని, బ్లడ్ బ్యాంకు ల్లో రక్తనిలువలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో బెడ్స్ అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలన్నారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని సూచించారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలన్నారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని ఇలాంటి వాటిని ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలన్నారు. ఫేక్ న్యూస్ ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని సూచించారు.

**భద్రత పెంచండి:**

అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు భద్రతను పెంచాలని శాంతి భద్రతల కు భంగం కలుగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. హైదరాబాద్ లోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూం కి అనుసంధానం చేయాలన్నారు. హైదరాబాద్ లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాలు, ఐటీ సంస్థల వద్ద భద్రత పెంచాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ సెక్యూరిటీ మీద దృష్టి సారించాలన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అవసరమైతే పీస్ కమిటీ లతో మాట్లాడాలని హిస్టరీ షీటర్ లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ డిపార్ట్ మెంట్ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలించారు.

**సైన్యానికి సంఘీభావంగా నేడు ర్యాలీ:**

దేశ సైన్యంతో మనమంతా ఉన్నామనే సందేశం ఇచ్చేలా భారత సైన్యానికి సంఘీభావంగా ఈరోజు సాయంత్రం 6 గంటలకు సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఇతర నేతలు హాజరుకానున్నారు.

## హైదరాబాద్‌లో ఆపరేషన్ అభ్యాస్

### నాలుగు చోట్ల సివిల్ మాక్ డ్రిల్

### కేంద్ర ఆదేశాల మేరకు నిర్వహించాం : సిటీ కమిషనర్ సీవీ ఆనంద్





హైదరాబాద్, మే 07 (తీన్మార్ న్యూస్): కేంద్ర ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో ఆపరేషన్ అభ్యాస్ నిర్వహించామని సిటీ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. హైదరాబాద్ లో మొత్తం నాలుగు చోట్ల సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ అనంతరం సీపీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు. బుధవారం (మే 7) 4 గంటలకు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి అలెర్ట్ ఇచ్చాం. రెండు నిమిషాల పాటు పోలీస్, ఫైర్ వాహనాలు, ఇండస్ట్రియల్ సైరన్లు మోగాయని తెలిపారు. నాలుగు ప్రాంతాల్లో మిస్సైల్ అటాక్ జరిగినట్టు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సందేశం ఇచ్చామని చెప్పారు. అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు ఈ మాక్ డ్రిల్‌లో పాల్గొన్నారన్నారు. నాలుగు ప్రాంతాల్లో పోలీసులు, మెడికల్, ఫైర్ డిజాస్టర్ రెవిన్యూ ఇతర విభాగాల అధికారులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. మిస్సైల్ అటాక్ జరిగిన ప్రాంతాలకు తరలి వెళ్లడం, మంటలు అంటుకుంటే ఆర్పడం వంటి అంశాలను ఈ డ్రిల్‌లో చూపించామని చెప్పారు. అంబులెన్స్‌లో రావడానికి, వెళ్లడానికి ట్రాఫిక్ క్లియరెన్స్ ఇచ్చామని క్షతగాత్రులను తరలించే విధానంపై మాక్ డ్రిల్ నిర్వహించామన్నారు. ఈ మాక్ డ్రిల్‌లో లా అండ్ ఆర్డర్ పోలీసులు క్రౌడ్ కంట్రోల్ చేశారని పేర్కొన్నారు. మాక్ డ్రిల్‌లో భాగంగా గాయపడిన క్షతగాత్రులకు వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స చేశారని చెప్పారు. మాక్ డ్రిల్‌లోని ఈ అంశాలు ప్రజల్లో అప్రమత్తత పెంచడానికేనని ప్రజలు ఎవరూ భయపడొద్దని సూచించారు. ఇది 54 సంవత్సరాల తర్వాత జరిగిన వార్ మాక్ డ్రిల్ అని తెలిపారు. మాక్ డ్రిల్‌లోని లోపాలను సమీక్షించుకుని అప్రమత్తత మెరుగు పర్చేలా చేస్తామన్నారు. ప్రజలు ఫేక్ వార్తలు నమ్మి భయపడొద్దని చెప్పారు.

## అత్యవసర పరిస్థితులపై ప్రజలకు అవగాహన

మొదటి పేజీ తరువాయి

మోగింది. యుద్ధ పరిస్థితుల్లో, అత్యవసర సమయంలో ఎలా వ్యవహరించాలో ప్రజలకు అవగాహన కల్పించగా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు డ్రిల్ ను పర్యవేక్షించారు. మొత్తం 24 శాఖల అధికారుల కోఆర్డినేషన్ తో ఈ డ్రిల్ చేపట్టగా ఫైరింగ్ జరిగినట్టు శబ్దాలు వినబడటం, టెర్రరిస్టులు కాల్పులు జరపడం, ఒక బిల్డింగ్ లోకి వెళ్ళి కాల్పులు జరిపితే అక్కడ ఉన్నవారిని సురక్షితంగా బయటికి తీసుకురావడం వంటి సంఘటనలను ప్రదర్శించారు. కాగా ఈ మాక్ డ్రిల్ అనంతరం హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు. ప్రజల్లో అవగాహన కల్పించడానికి, వారిని అప్రమత్తంగా ఉంచడానికి ఈ డ్రిల్ సన్నహక చర్య అన్నారు. ఎవరూ ఎలాంటి భయభ్రాంతులకు గురి కావద్దని పేర్కొన్నారు. పారిశ్రామిక సైరన్లు, పెట్రోలింగ్ వెహికిల్స్, పోలీస్ సైరన్లు మోగించి ఎక్కడివారు అక్కడ ఉండాలని సూచించామని, వైమానిక దాడులు జరిగితే ఎలా వ్యవహరించాలో ప్రజలకు అవగాహన కల్పించేలా డ్రిల్ చేపట్టామని తెలియజేశారు.

## బుద్ధభవన్ పక్కనే హైడ్రా పోలీసు స్టేషన్ ఏర్పాటు

హైదరాబాద్, మే 07 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లో ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటల పరిరక్షణే భాగంగా ఏర్పాటైన హైడ్రా మరింత పటిష్టమవుతోంది. ఆక్రమణ దారుల ఆటలు కట్టించేందుకు అధికారికంగా సిద్ధమైంది. దురాక్రమణలకు పాల్పడితే కటకటాల పాలుకేనని హెచ్చరించడమే కాకుండా అందుకు సంబంధించి ప్రత్యేక స్టేషన్ ను సిద్ధం చేసింది. ఇప్పటి వరకు స్టేషన్ లేకుండానే కబ్జాదారులను గడగడలాడించిన హైడ్రాకు సంబంధించిన మొట్టమొదటి పోలీస్ స్టేషన్ నేడు సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభమవుతోంది. హైదరాబాద్ లోని బుద్ధభవన్ పక్కనే హైడ్రా పోలీసు స్టేషన్ ను ఏర్పాటు చేశారు. ఈ స్టేషన్ కు ఎస్‌హెచ్‌వోగా ఏసీపీ తిరుమల్ వ్యవహరిస్తారు. కొత్తగా ఏర్పాటు చేసిన స్టేషన్ కు ఆరుగురు ఇన్‌స్పెక్టర్లు (సీఐలు), 12 మంది ఎస్ఐలు, 30 మంది కానిస్టేబుల్స్ కేటాయించారు. ఈ పోలీసు స్టేషన్ లో 10,500 ల చదరపు అడుగుల విస్తీర్ణం జీ ప్లస్ 2 గా నిర్మించారు. ప్రభుత్వ భూములు, పార్కులు, రహదారులు, చెరువులు, నాలాలను ఆక్రమించిన వారిపై ఇకనుంచి హైడ్రా పోలీసు స్టేషన్ లో కేసులు నమోదు చేసుకుంటారు. చెరువులు, నాలాలు, ప్రభుత్వ స్థలాలలో మట్టి పోసిన వారిపై కూడా హైడ్రా పీఎస్ లో కేసులు నమోదు చేస్తారు. చెరువుల్లోకి మురుగు నీరును నేరుగా వదిలిన వారిపైన కూడా కేసులు నమోదు చేయనున్నారు హైడ్రా అధికారులు.

## అంతర్జాతీయ దృష్టిని ఆకర్షిస్తోన్న హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి

పాల్గొనేందుకు వివిధ దేశాల కంటెస్టెంట్లు ఎయిర్ పోర్టులో అడుగుపెడుతున్న నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయం ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. వచ్చిన ప్రతి కంటెస్టెంట్‌కు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఆధారంగా సాంప్రదాయ వస్త్రధారణతో, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలుకుతోంది. ఆతిథ్య పరంగా రాష్ట్రం తన విస్తృతతను చాటుతోంది. అధికార యంత్రాంగం, సంఘటిత సిబ్బంది రోజూ 24 గంటలూ పనిచేస్తూ వచ్చిన అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తున్నారు. ఎయిర్ పోర్ట్ నుంచీ వసతి కేంద్రాల వరకు వాహనాల ఏర్పాటు, భద్రతా చర్యలు, ఆతిథ్య సేవలు అన్నింటినీ అధిక శ్రద్ధతో పర్యవేక్షిస్తున్నారు. ఇంకా మరిన్ని దేశాల నుంచి అందాల రాణులు హైదరాబాద్‌కు చేరుకునే అవకాశం ఉండటంతో నగరంలో పండుగ వాతావరణం నెలకొంది. మిస్ వరల్డ్ ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించి, హైదరాబాద్‌ను ప్రపంచ దృష్టికి తీసుకెళ్లే లక్ష్యంతో అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

## రాష్ట్ర ప్రజలకు వాతావరణ శాఖ బిగ్ అలర్ట్

మొదటి పేజీ తరువాయి

రోజుల పాటు (మే 8 నుంచి మే 14, 2025) ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. కొద్ది రోజుల క్రితం తెలంగాణలో మే 6 నుంచి 9 వరకు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హైదరాబాద్ సెంటర్ సూచించింది. ఈ వాతావరణ పరిస్థితులు మే 10 తర్వాత కూడా కొనసాగవచ్చని, ముఖ్యంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇందులో భాగంగా. సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో మే 7 నుంచి 9 వరకు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించింది. మే 15 తర్వాత తూర్పు తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

## గిరిజన గురుకులాల సొసైటీకి దక్కిన స్కోచ్ అవార్డు



హైదరాబాద్, మే 07 (తీన్మార్ న్యూస్): అట్టడుగు వర్గాల అక్షర జ్యోతిగా గురుకులాలు వెలుగొందాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ప్రతిష్టాత్మకమైన స్కోచ్ అవార్డును గిరిజన గురుకులాల సొసైటీ దక్కించుకున్నది. ఈ మేరకు బుధవారం మంత్రి సీతక్క మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేసిన సెక్రెటరీ సీతాలక్ష్మి, ఇతర అధికారులను అభినందించారు. ప్రైవేటు కార్పొరేట్ స్కూల్లకు దీటుగా గిరిజన గురుకులాలు ఫలితాలు సాధించడం పట్ల మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు

## జెడ్పీహెచ్ఎస్ మద్దిగట్లలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



పెద్దమందడి మే 07 (తీన్మార్ న్యూస్) : మోజర్ల మండలం పెద్దమందడి పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మద్దిగట్లలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి శిక్షణ శిబిరం ప్రారంభమైంది. 15 రోజులపాటు కొనసాగనున్న ఈ శిబిరంలో విద్యార్థులకు యోగ, ధ్యానం, శ్వాసవ్యాయామాలు మొదలైన వాటితో పాటు గణిత, సైన్స్‌లోని ప్రాథమిక విశేషాలు, చిన్న చిన్న ప్రయోగాలు నేర్పించనున్నారు. అంతేకాక, జానపద నృత్యం, భరతనాట్యం వంటి సాంస్కృతిక అంశాలతో పాటు కరాటే, హాకీ, ఫుట్‌బాల్, క్రికెట్ వంటి క్రీడలపై శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ల సహకారంతో గ్రామంలోని విద్యార్థులందరికీ శిక్షణ అందిస్తున్నారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థులు శారీరక, మానసిక అభివృద్ధితో పాటు సృజనాత్మకతలో మెరుగులు దిద్దుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. వరప్రసాదరావు ఆకాంక్షించారు. ఉపాధ్యాయులైన రాధ, నందిని, పావని, ఇతర శిక్షకులు కూడా పూర్వకంగా పాల్గొన్నారు.

## నిరంతరం ఉద్యమాల సారథి కామ్రేడ్ బి.అరుణ్



దేవరకద్ర ప్రతినిధి,మే07(తీన్మార్ న్యూస్) : ప్రజా ఉద్యమాల నేత కామ్రేడ్ బి. అరుణ్ 17వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ అజ్జకొల్లు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ బి. అరుణ్ స్తూపానికి పూలమాల వేసిన కామ్రేడ్ బి.విష్ణు సీనియర్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.అనంతరం, సీపీఎం మండల కార్యదర్శి వెంకట్ రాములు మాట్లాడుతూ నిరంతరం ప్రజా ఉద్యమాల్లో ఉండి ప్రజలను ఏకం చేసి ఉద్యమాల వైపు నడిపించిన కామ్రేడ్ బి అరుణ్ అని కోరారు. కార్మిక వర్గ బడుగు బలహీన వర్గాల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రజా సమస్యలను తీర్చే విధంగా నిరంతరం ఉద్యమాల సారథిగా ఒక వెలుగు వెలిగిన కామ్రేడ్ బి.అరుణ్ 17 వ వర్ధంతి వైభవంగా జరుపుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు హమ్మలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం చాలా శ్రమతో కూడుకున్నది



దేవరకద్ర ప్రతినిధి,మే07(తీన్మార్ న్యూస్) : ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగం అంటే చాలా సులభంగా ఉంటుందనే భావన చాలా మందిలో ఉందని, కానీ ఆర్టీసీలో ఉద్యోగం మాత్రం చాలా శ్రమతో కూడుకున్నదని మాజీ ఎంపీపీ వెంకట్ నారాయణ, పోతురాజు రాములు అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆర్టీసీ కండక్టర్ దామోదర్ యాదవ్ కు ఘనంగా పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 28 సంవత్సరాలు సర్వీస్ లో ఎటువంటి రిమార్కు లేకుండా క్రమశిక్షణ నిబద్ధతతో తన విధులు నిర్వహించారని కొనసాగారు. ప్రతి ఒక్కరూ దామోదర్ యాదవ్ ను ఆదర్శంగా తీసుకుని విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పదవి విరమణ తో ఆయురు ఆరోగ్యాలతో శేషజీవితం గడుపాలని కోరారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని అయితే ఇన్ని రోజులు వారు ఎలాంటి సేవలందించారన్నది చాలా రోజుల పాటు గుర్తుంటుందన్నారు. ముఖ్యంగా ఆర్టీసీలో సుదీర్ఘకాలం పాటు చేయడం చాలా శ్రమతో కూడుకున్నదన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు,డిపోలో పని చేసే సిబ్బంది శారీరక శ్రమ అంతా ఇంతా కాదన్నారు. వీరంతా ప్రతి రోజు పని చేస్తేనే ఎన్నో వేల మంది తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుతారన్నారు. అదే వీరు ఒ[illegible]క్క రోజు పని చేయకపోయినా ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించిపోతుందన్నారు. ఇన్ని రోజులు పాటు చాలా కష్టపడ్డారని ఇక నుంచి కుటుంబ సభ్యులతో సంతోషంగా వారు గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డె కృష్ణ,మార్కెట్ డైరక్టర్ శ్రీనివాసులు, విజయ్, మాజీ సర్పంచ్ నాగ శేషన్న, టీచర్ అంజనేయులు, రవీందర్ రెడ్డి, నాయకులు శేషన్న, గట్టన్న, మాజీ సర్పంచ్ వేమన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల భూముల్లో గోదాముల నిర్మాణం ఆపండి



పెద్దమందడి మే07 (తీన్మార్ న్యూస్) : పెద్దమందడి మండలంలోని, మోజర్ల గ్రామంలో, సర్వే నెంబర్ 331లో నూతనంగా నిర్మించే గిడ్డంగుల గోదాం నిర్మాణాన్ని ఆపాలని మోజర్ల గ్రామ దళితులు బుధవారం తాహసిల్దార్ ఎన్.సరస్వతి కి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ 2023 సం. లో అక్కడే కేంద్రీయ విశ్వవిద్యాలయం నిర్మించాలని ప్రయత్నించినప్పటికీ అప్పటి కలెక్టర్ యాశ్విన్ భాషాకి దళితుల భూముల్లో నిర్మించొద్దని వినతి పత్రం ద్వారా వివరించినప్పటికీ వారు విరమించారు. కానీ నేడు తతంగంతో ఈ మధ్యకాలంలో అక్కడ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా గిడ్డంగుల గోదాంలను నిర్మించాలని మంగళవారం సర్వే చేస్తుండగా దళిత రైతులు అడ్డుకోవడం జరిగింది. ఈ గోదాం నిర్మాణం చేపట్టవద్దని వినతిపత్రం ద్వారా ఎమ్మార్వోకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత పెద్దలు, రైతులు పాల్గొనడం జరిగింది.

# అప్పుల బాధతో ఉన్నప్పటికీ సంక్షేమ ఫలాలు అమలు

### పేదవారి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

### సంక్షేమ పథకాలను అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ములుగు జిల్లా, మే 07 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలోని వాజేడు మండలం టేకులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నాగారం నుండి పాయబట్ల వరకు 400 లక్షలతో బి.టి రోడ్డు నిర్మాణ పనులు,150 లక్షల అంచనా విలువ తో వాజేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణం, ఎద్చర్లపల్లి నుండి ముత్తారం వరకు 300 లక్ష తో బి.టి. రోడ్డు నిర్మాణం పనులను శంకుస్థాపనలు, 14 లక్షలతో నిర్మించిన బేబీ బర్త్ వెయిటింగ్ భవనము ను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ , ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి ప్రారంభించినారు. అనంతరం కొంగాల గ్రామం 57 మందికి , నాగారం గ్రామం 64 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు. అనంతరం వెంకటాపురం మండలం కేంద్రంలో అంచనా విలువ 60 లక్షల నిధులతో ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ (పి.ఆర్) కార్యాలయ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి శంకుస్థాపన చేశారు. పాత్రపురం గ్రామంలోని రైతు వైదికలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మంత్రి పొంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, వాజేడు, వెంకటాపూరం మండలాలలో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు.

గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేయడానికి కార్యక్రమాలను చేపట్టిన ఈ సంవత్సరం ఉగాది నుండి ధనికుడు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు. గతంలో పాలించిన దొర కాలంలో అరకొరగా ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేటి ప్రజా ప్రభుత్వం పది నెలల కాలంలోనే 57 వేల 662 ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చి పేద రైతులకు చుట్టంగా మార్చిందని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాజీవ్ వికాస్ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంతో అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అర్హులైన వారందరికీ జూన్ 2వ తేదీన ఆరువేల కోట్ల రూపాయలను అందజేయడం జరుగుతుందని అన్నారు. నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు నిరుపేదలు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు పొందడానికి పది లక్షల రూపాయలను పెంచడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం పేదల పట్ల సవతి తల్లి ప్రేమ కనపరిచినప్పటికీ నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పేదల కన్నీళ్లను చూడచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని, రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగుపరిన అనంతరం నూతన పథకాలను అమలు చేయడం జరుగుతుందని మంత్రి వివరించారు.

ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం.

భద్రాచలం శాసన సభ్యులు

తెల్లం వెంకట్రావు. భద్రాచలం నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం వాజేడు, వెంకటాపురం మండలాలలో జరిగిన పలు కార్యక్రమాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని గ్రామాల నిరుపేద ప్రజలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. తన నియోజకవర్గం పరిధిలోని వాజేడు, వెంకటాపురం మండలాలలోని అన్ని గ్రామాలలో అన్ని వర్గాల నిరుపేద ప్రజలు ఉన్నారని వారందరికీ దశలవారీగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తాను ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదని అన్నారు. వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో 106 ఇల్లు మంజూరు కాగా 62 ఇండ్లు గ్రౌండ్ లెవెల్ లో ఉన్నాయని 15 ఇండ్లు గ్రౌండ్ ఇండ్లు నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు చెల్లించడం జరిగిందని వివరించారు. ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఐటిడిఏ పరిధిలోని ఆదివాసి గిరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం అదనపు ఇండ్లను కేటాయించిందని అన్నారు. ఈ కార్యక్రమములలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## 25 ఏళ్లకు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పెద్దమందడి. మే07: (తీన్మార్ న్యూస్). వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం, మద్దిగట్ల-మోజర్ల గ్రామంలో, 25 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వపు విద్యార్థిని %ఆ% విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకరికి ఒకరు చూసుకొని భావోద్వేగ నికి గురైన సంఘటన పెద్దమందడి మండలం మద్దిగట్ల-మోజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోనిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనలో చోటు చేసుకుంది. మద్దిగట్ల -మోజర్ల ఉన్నత పాఠశాల పదవ తరగతి 1998-99 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించారు. మిత్రులంతా నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ అందరూ ఆనంధంగా గడిపారు. ఈ సందర్భంగా మిత్రులంతా అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో సరదాగా గడిపారు. బలపం పట్టించి ఆ ఆ లు నేర్పిన గురువుల తో పాటు పదవ తరగతి లో పాఠాలు చెప్పిన గురువులందరిని సన్మానించారు.

పాఠశాల లో చదువుకొని పదవ తరగతి పూర్తి అయిన తర్వాత ఉన్నత చదువులు చదివి కొందరు ఉద్యోగస్తు లుగా,మరి కొందరు వ్యాపారల, రాజకీయ వంటి రంగాలలో స్థిర పడిన వారు కొందరు కాగా, మరికొందరు పుట్టిన ఊరు లోనే సొంత వ్యాపార లు చేస్తూ సెటిల్ అయ్యారు. 2015 లో కొందరు కలుసుకొని అప్పటినుంచి వీరందరూ ఒక గ్రూపుగా ఏర్పడి తమలో ఎవరికైనా సమస్యలు ఉంటే తోడ్పాటును అందించడం వంటివి చేస్తున్నారు. అందులో భాగంగానే మళ్లీ 25 సంవత్సరాల తర్వాత బుధవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని తమకు విద్యాబోధన చేసిన గురువులకు సన్మానం చేసి వారికి జ్ఞాపికలను అందజేశారు. గురు పాదాలకు పూల అభిషేకం చేసి వారి ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమం లో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాపన్న, డి.రాములు, ఉపాధ్యాయులు రమేష్ గౌడు, శాంతన్న, విజయభాస్కర్ రెడ్డి, విమల, లక్ష్మి,, పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

### ధాన్యం కొనుగోలు ప్రక్రియపై

### అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



హనుమకొండ జిల్లా, మే 07 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఐకెపి, పిఎసిఎస్ ల ద్వారా చేపడుతున్న ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఐకెపి, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన అంశాలపై పౌర సరఫరాలు, డీఆర్డీఏ, సహకార, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరిపోను గన్నీ బ్యాగులు, ట్రాన్స్పోర్ట్ ఇబ్బందులు ఏవైనా ఉన్నాయా, ఎక్కడైనా ధాన్యం తడిసిందా, టార్పాలిన్లు సరిపోను ఉన్నాయా, ధాన్యం అమ్మిన రైతులకు సకాలంలో పేమెంట్ జరుగుతుందా అని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆయా అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రానున్న రోజుల్లో ఎంత ధాన్యం రానుందో అధికారులు అంచనా తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే కేటాయించిన మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం తరలింపులో రవాణా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడవకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ఎప్పటికప్పుడు సూచనలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, డీపీఎం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఊహించింది... చూసింది ఒకలా ఉంది

**పనులు సకాలంలో పూర్తి చేయకపోతే కఠిన చర్యలు**

**మూడు షిఫ్టులలో పుష్కర పనులు జరగాలి**

**దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 07 (తీన్మార్ న్యూస్): ఊహించింది ... చూసింది ఒకలా ఉందని, పనులు సకాలంలో పూర్తి చేయకపోతే కఠిన చర్యలు ఫేజ్ చేయడానికి సిద్ధంగా ఉండాలని, ఆశించిన స్థాయిలో పుష్కర పనులు జరగడం లేదు. 24%శ%7 మూడు షిఫ్టులలో పుష్కర పనులు జరగాలని దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు తెలిపారు. బుధవారం కాళేశ్వరం వద్ద జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా విఐపి ఘాట్‌లు, గోదావరి ఘాట్‌లు, టెంట్ సిటీ, గోదావరి హారతి ప్రాంతం, పుష్కర స్నానాల ప్రాంతం, 100 గదుల సత్రం, హెలిప్యాడ్ తదితర ఏర్పాట్లను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టుమారో అన్న పదం వాడొద్దని సూచించారు. ప్రతి రోజు చాలా ముక్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా సరస్వతి పుష్కరాలు నిర్వహిస్తున్నదని ప్రాధాన్యతను గమనించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ లో సీఎం పుష్కరాల ఏర్పాటు పనులను అడిగి తెలుసుకున్నారని, బాధ్యత తీసుకోవాలని సూచించారని తెలిపారు. పనుల్లో జాప్యం జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో జరిగిన గోదావరి, కృష్ణా పుష్కరాలను దృష్టిలో. పెట్టుకుని భక్తులకు ఎలాంటి సమస్య రావొద్దని, భక్తులు సంతోషంగా వచ్చి పుష్కర స్నానాలు ఆచరించేలా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. పనులు పర్యవేక్షణ కు ప్రత్యేక అధికారులను నియమించి విధులు కేటాయించి పర్యవేక్షణ చేయాలని వివరించారు. అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు. ప్రతి రోజు విఐపి, పీఠాధిపతులు వస్తారని తెలిపారు. మొట్టమొదటి సారిగా జాయ్ రైడ్, టెంట్ సిటీ ఏర్పాటు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ను అభినందించారు.సివిల్ పనులు చాలా పెండింగ్ ఉన్నాయని, లోపాలు రావొద్దని తెలిపారు. రానున్న వారం రోజులు చాలా ముఖ్యమని చాలా కష్టపడి 24%శ%7 పనులు జరగాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ పనులు నత్తనడకన జరుగుతున్నాయని, నిద్రావస్థలో ఉందని అసంతృప్తి వ్యక్తం చేసి చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల భూమిని లీజుకు తీసుకుని విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు తాత్కాలిక రహదారి నిర్మిస్తున్నారని, పుష్కరాల ప్రాధాన్యత గుర్తించి భూమి ఇచ్చిన రైతులను అభినందించారు. రెండు రోజుల్లో మంత్రి వస్తున్నారని, షేప్ మారాలని ఆదేశించారు. పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని జడ్పి సీఈఓ పర్యవేక్షణ చేయాలని, పారిశుద్ధ్య పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యహరిస్తున్నారని సమన్వయంతో ఉండాలని సూచించారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను విజయవంతం చేశామని అదే స్ఫూర్తితో సరస్వతి. పుష్కరాలను దిగ్విజయంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. రోడ్లు మరమ్మతులు చేయాలని, హెలిప్యాడ్ కో ఆర్డినేట్స్ పక్కాగా ఇవాలని సూచించారు. షవర్ పనులు పెండింగ్ ఉన్నాయని, అలాగే గోదావరిలోకి భక్తులు వెళ్లకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. మరుగుదొడ్లు చాలా బాడ్ కండిషన్ లో ఉన్నాయని వేగం పెంచాలని తెలిపారు. పుష్కరాలను మోడల్ గా చేయాలని ఇతర రాష్ట్రాల కు ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాలు నుండి ప్రజా ప్రతినిధులు, న్యాయ వాదులు, భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఫుడ్ కోర్టు, స్టాళ్లు, ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 12 రోజులు పాటు సందడిగా పండుగ వాతావరణంలో పుష్కరాలు జరగాలని ఆదేశించారు. విఐపి ఘాట్ రోడ్డు. బారికేడింగ్ చేయాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ టీములు ఏర్పాటు చేయాలని, పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్ని రోడ్లు మరమ్మతులు చేసి గుంతలు లేకుండా పూడ్చాలని పేర్కొన్నారు. ఇరిగేషన్, పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్, దేవాదాయ ఇంజినీరింగ్ శాఖల అధికారుల విధులు చాలా ముఖ్యమైనవని తెలిపారు. పుష్కరాలు పూర్తి అయ్యే వరకు అధికారులకు, సిబ్బందికి ఎలాంటి సెలవులకు అనుమతి లేదని, జిల్లా కలెక్టర్ అనుమతి మలేకుండా కార్యస్థానం విడిచి వెళ్ళొద్దని, అంకితభావంతో పని చేయాలని తెలిపారు. ప్రతి రోజు 5 వేల మందికి ఉచిత అన్నదానం చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 15వ ముఖ్యమంత్రి వస్తున్నారని, సరస్వతి మాతా విగ్రహం ప్రారంభోత్సవం, పుష్కర స్నానం, దర్శనం, హారతి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. గ్రాండ్ మానర్ లో చేయాల్సిన అవసరం ఉందని, పారిశుధ్యం, మంచినీరు, మరుగుదొడ్లు, రహదారుల మరమ్మతులు, విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు రహదారికి గ్రావెల్ వేయాలని తెలిపారు. ఇన్సినిరేటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 5 సెక్టార్లు, 18 జోన్లుగా విభజించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గోదావరిలో వైద్యుద్దీ కరణ చేయాలని తెలిపారు. గోదావరిలో వ్యర్ధాలు తొలగించి పరిశుభ్రం చేయాలని తెలిపారు. హారతి కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు పాల్గొననున్నందున ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నోడల్ అధికారులు నియామకం ద్వారా పనులు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. 12 మే వరకు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. విఐపి ఘాట్ వద్ద విఐపిలకు షవర్స్, బట్టలు.

మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హారతి కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలు వీక్షించేందుకు వీలుగా పట్టణంలోని ప్రదాన కూడళ్ళలో ఎల్ ఈ డి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ మంగళవారం సచివాలయంలో సమావేశం నిర్వహించి మంత్రులు దిశానిర్దేశం చేసారని, పుష్కరాలు మన రాష్ట్ర పండుగ అని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. వాళ్ళు చేయలేదు. వీళ్ళు చేయలేదని చెప్పకుండా రేయింబవళ్లు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి పుష్కరాలను విజయవంతం చేయాలని సూచించారు. ఏర్పాట్లు చేయడం మనందరి భాద్యతని ఏ ఒక్కరిదో భాద్యత కాదని టీము వర్కుగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాదాయ శాఖ ఆర్జేసి రామ కృష్ణారావు, ఇరిగేషన్, పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్, దేవాదాయ, విద్యుత్తు, వైద్య ఆరోగ్య శాఖ, డిఆర్డీఓ, సమాచార శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో లారీలను ధాన్యం కేంద్రాలకు పంపించాలి

**ధాన్యం కొనుగోళ్లలో కోతలకు పాల్పడవద్దు**

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్**



జనగామ జిల్లా, మే 07 (తీన్మార్ న్యూస్): బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై రైస్ మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్స్ తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ బ్యాగులను సరైన విధంగా నిర్వహించాలన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి సమస్య రాకుండా చూడాలని రైస్ మిల్లర్లను కోరారు. అలాగే ఎక్కడైనా ధాన్యం కొనుగోళ్లలో తరుగు, తదితర అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాల వద్దకు లారీలను సకాలంలో పంపించాలని, సరిపడా లారీలను కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలని లారీ కాంట్రాక్టర్స్ ను ఆదేశించారు. ఎటువంటి ఆలస్యం చేయరాదన్నారు. ఎక్కడా ఎలాంటి నిర్లక్ష్యం తగదన్నారు. ఈ సమావేశంలో డీసీఎస్ఓ సరస్వతి, డీఎం సీఎస్ హాతీరాం, ఆర్టీఓ శ్రీనివాస్ గౌడ్, రైస్ మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కేంద్రాల నిర్వహణ, రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, మే 07 (తీన్మార్ న్యూస్): ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణ, రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు, జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి, సంబంధిత అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, కేంద్రాల నిర్వహణ, రవాణా తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ ప్రాథమిక సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, హార్టికల్చర్ తదితర శాఖల ద్వారా నిర్వహించబడే ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలలో ప్రభుత్వ నాంస్ ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలు రైతుల ఖాతా వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్యం అన్ని కేంద్రాలలో టార్పాలిన్స్ , అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు,

డిమాండ్ కు అనుకూలంగా లారీలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బంది, కాంట్రాక్టర్స్ లపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో కేంద్రాల నిర్వహణ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డివిహెచ్ఓ మరియన్న , తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్మిషన్స్ పెంచేందుకు కెరియర్ క్యాంప్స్ నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా, మే 07 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లా ఇంటర్మీడియట్‌హ్యేధికారి మరియు కళాశాలహౌప్రిన్స్ పాల్స్‌హ్యేతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు జి.సంధ్యారాణి లు పాల్గొని కళాశాల లో అడ్మిషన్ల పెంపు కు కృషి చేయాలని పేర్కొన్నారు. 2024.25 విద్యా సంవత్సరంలో జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలహౌప్రకారం, ఏ ఏ కళాశాలల్లో తక్కువ శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు, అందుకు గల కారణాలను అధ్యయనం చేసి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు. సంప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని శ్రద్ధ తీసుకుని విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేలా ప్రత్యేక క్లాసులు తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సెస్సీ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల వివరాలు తెలుసుకొని వారు భవిష్యత్తులో సరైన కోర్సులను ఎంపిక చేసుకునేలా కెరీర్ అవేర్‌నెస్ క్యాంపులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ని ఆదేశించారు. ప్రభుత్వ కాలేజీలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కళాశాలల ప్రిన్సిపాల్స్, లెక్చరర్స్ కృతనిశ్చయంతో ఉద్యోగ నిబద్ధతలను పాటించి, చేస్తున్న వృత్తి ధర్మానికి న్యాయం చేసినట్లయితే సక్సెస్ మీ వెంటే ఉంటుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇంటర్మీడియట్ స్టేజ్ అనేది విద్యార్థిని విద్యార్థులకు చాలా కీలకమైనదని, వారిని మంచి మార్గంలో నడిపించుటకు విద్య బోధన అందించుటకు లెక్చరర్స్ నిబద్ధత కలిగి ఉండి విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ఇంటర్ అడ్మిషన్లు మరియు ఫలితాల సమీక్షలో భాగంగా బోర్డు నియమ నిబంధన మేరకు ప్రభుత్వ ప్రైవేటు భవనాలకు ఫైర్ సేఫ్టీ నిబంధనలు, భవన స్ట్రక్చర్ సౌండ్, సానిటరీ సర్టిఫికెట్లు తప్పనిసరి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ కళాశాలల పర్యవేక్షకులు ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలి

**తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డా. మంత్రి నర్సింహయ్య**

దేవరకద్ర ప్రతినిధి,మే07(తీన్మార్ న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేసి అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు వెంటనే అందజేయాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డా. మంత్రి నర్సింహయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మంత్రి నర్సింహయ్య మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగులు సబ్సిడీ రుణాలు పొందాలంటే సిబిల్ స్కోర్ తప్పనిసరి పెట్టడంతో నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఆశలు పెట్టుకుని నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు చేసుకుంటే సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం ద్వారా ఎంతోమంది నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను కోల్పోతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేయడానికి గతంలో ఏ ప్రభుత్వం పెట్టని నిబంధన పెట్టి నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు జల్లిందన్నారు. నిరుద్యోగులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి సబ్సిడీ రుణాలు అందజేయడానికి ఇలాంటి నిబంధనలు పెట్టకుండా బ్యాంకులకు సంబంధం లేకుండా నేరుగా ప్రభుత్వమే రాజీవ్ యువ వికాసం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీ రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాడం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల శ్యాంసుందర్, పట్టణ అధ్యక్షులు సాతర్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ఆపరేషన్ "సిందూర్" విజయవంతం




సిద్ధిపేట, మే 07 (తీన్మార్ న్యూస్): పెహల్గాంలో 28 మంది అమాయక పౌరుల ప్రాణాలు తీసి పాకిస్తాన్‌లో నక్కిన ఉగ్రమూకలను ఏరివేయడమే లక్ష్యంగా భారత్ సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడంపై దేశవ్యాప్తంగా జయజయధ్వానాలు మోరుమోగుతున్నాయి. అమాయకులను పొట్టనపెట్టుకున్న ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పారంటూ ప్రశంసిస్తున్నారు. దీనిపై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా స్పందించారు. సిద్ధిపేట జిల్లా కోహెడ గ్రామంలో 41 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ అనంతరం ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై హర్షం వ్యక్తం చేస్తూ భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడి ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంపై గట్టి చప్పట్లతో అభినందనలు తెలుపుతున్నానన్నారు.

రాజకీయాలు, పార్టీలకతీతంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు పూర్తి మద్దతు తెలుపుతున్నామన్న పొన్నం. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతో పాటు, అన్ని పార్టీల నాయకులు ఈ చర్యను సమర్థిస్తున్నాయి. ఉగ్రవాదుల చర్యలకు బుద్ధి చెప్పే విధంగా సైనిక చర్యలు ఉండాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు. దేశ సమగ్రతకు పాటుపడుతున్న సైనిక చర్యలకు మద్దతు ఇస్తున్నాం. భారత సైనికులకు శుభాకాంక్షలు, అభినందనలు అని పేర్కొన్నారు.

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై ఫిర్యాదు

సంగారెడ్డి, మే 07 (తీన్మార్ న్యూస్): ముస్లిం యువకులు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై పోలీసులకు ఫిర్యాదు చేయడం కలకలంగా మారింది. వివరాల్లోకి వెళితే పవన్ కల్యాణ్ ఉగ్రవాదుల గురించి మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పోలీసు స్టేషన్‌లో ముస్లిం యువకులు ఫిర్యాదు చేశారు. ముస్లింలు ఉగ్రవాదులు అంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు ద్వేషపూరితంగా ఉన్నాయని ఆయనపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ముస్లింల గుర్తింపు అయిన టోపీలు, గడ్డాలు, కుర్తాలు, స్కార్ఫ్‌ను పవన్ కల్యాణ్ ఉగ్రవాదానికి చిహ్నాలుగా ప్రదర్శిస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. కాగా ఈ వ్యాఖ్యలు ద్వేషపూరితంగా ఉన్నాయని ముస్లింలను కించపరిచే విధంగా ఉన్నాయని ఆయనపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జహీరాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఖాజా ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.





# భారత్ గర్జన.. సిందూరం మెరిసింది

సగం ప్రపంచమంతా నిద్రపోతున్నది. మిగా సగం ప్రపంచం తమ పనుల్లో నిమగ్నమయ్యింది. నిదుర పోయిన వారికి ఏం జరిగిందో తెలియలేదు. పట్టపగలు అయినా మిగతా సగం ప్రపంచం గుర్తించలేదు. సరిగ్గా పహల్గామ్ దాడి జరిగిన పక్షం రోజులకు అర్ధరాత్రి వేళ – భారత ప్రతీకారాగ్నితో ప్రత్యర్థి పాక్ గగన తలం సింధూర కాంతులతో ఎరుపెక్కింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో టెర్రరిస్టులు దాక్కున్న తొమ్మిది కలుగుల్లోకి దూరి భారతీయ విస్ఫోటక అస్త్రాలు నేలమట్టం చేశాయి. వాటిల్లో దాక్కున్న టెర్రరిస్టులు ఎంతమంది చచ్చారో లెక్క తేలాల్సివుంది. అంచనాకైతే వందమందికి పైనే వుంటారని తెలుస్తోంది. అర్ధరాత్రి చిమ్మచీకట్లో ఫెళఫెళార్భటులతో శత్రుభూమిలో నిప్పులు కురిపిస్తూ భారత్ జరిపిన ఈ దాడి అని తెల్లారేసరికల్లా తెలిసి యావత్తు ప్రపంచం ఉలిక్కి పడింది. పాకిస్తాన్ వెన్నులో అయితే వణుకే పుట్టింది. ఉన్మాదుల కాల్పుల్లో తమ భర్తల్ని కోల్పోయిన భారత స్త్రీలు– ముష్కర స్థావరాల్ని పేల్చేసిన భారతీయ అస్త్రాలు రగిల్చిన సింధూర కాంతుల్ని చూసి గర్వంతో ఉప్పొంగే వుంటారు. చరిత్రలో నిలిచిపోయే ఈ భారతీయ ప్రతీకార దాడికి ప్రపంచదేశాలన్నీ దన్నుగా నిలిచాయి. భారత్ ను దోషిగా నిలబెట్టాలని చివరి క్షణంలో పాకిస్తాన్ భద్రతాసమితిలో చేసిన దింపుడు కళ్లెం ప్రయత్నం బెడిసికొట్టింది. ఒక్కదేశం కూడా పాక్ తో కలిసి రాలేదు. రెండువాలాల పాటు పకడ్బందీగా తెరవెనుక యుద్ధ వ్యూహాలు పన్ని, అందరి మద్దతు కూడగట్టి, పటిష్టమైన నిఘా వ్యూహం పన్ని నిర్వహించిన ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ సింధూర్ అని నామకరణం చేశారు. కాగల కార్యం మన సేన అత్యంత పకడ్బందీ వ్యూహంతో నిర్వహించిన తీరు అభినందనయం. మతం పేరిట జరిపిన మారణహోమంలో నిష్కరణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయక హిందూ పర్యాటకుల ఆత్మలు శాంతించాయని భావిద్దాం. ఇంతటితో ఊరుకో... దుస్సాహసానికి దిగితే సర్వనాశనం తప్పదు అని అమెరికా పాకిస్తాన్ కి చేసిన హెచ్చరికతో కూడిన హితవుకి తల ఒగ్గిందా సరే... లేకుంటే మళ్ళీ కల్లో కూడా వూహించడానికి భయంతో చచ్చేలా గుణపాఠం చెప్పడానికి భారతీయ సేనలు సరిహద్దుల్లో మోహరించాయి. తమ భర్తలను చంపిన మతోన్మాదుల రక్తంతో మన సోదరీమణుల ఎదుట తిలకం దిద్దిన సైన్యం సాహసానికి వందనం. మొత్తంగా కొందరు అనుకున్నట్లుగా కాకుండా ..ఆలస్యం లేదంటూనే.. భారత్ గర్జించింది. తన సత్తా ఏమిటో చాటింది. మనమేంటో మరోమారు పాక్‌కు రుచి చూపింది. పాముకు పాలుపోసి పెంచుతున్న ఉగ్రమూకల పుట్టలను పగులగొట్టింది. పహల్గామ్ ఊచకోత జరిగిన సరిగ్గా పక్షం రోజలకు అర్ధరాత్రి వేళ పాక్‌పై భారత్ యుద్ధవిమానాలు దాడికి దిగాయి. లక్ష్యాన్ని ఛేదించాయి. ఉగ్రస్థావరాలు లక్ష్యంగా చేసిన మెరుపుదాడితో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఉగ్రవాదులను మట్టుబెట్టే క్రమంలో కేవలం వారి స్థావరాలనే ఎంచుకుని లక్షిత దాడులకు దిగింది. 9చోట్ల దాడులతో వందకు పైగానే ఉగ్రవాదులు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. గత పాలకులు నెహ్రూ, ఇందిరాగాంధీల దూరదృష్టి లోపం వల్ల పాక్‌తో నిరంతరంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. నాకేం తెలియదని నంగనాచి కబుర్లు చెబుతోంది. అప్పట్లో జరిగిన యుద్ధాల్లో పాక్ జట్టు మనచేతికి వచ్చినా పాక్‌ను దయతలచి వదిలి పెట్టడం జరిగింది. ఏకుమేకు అయిన చందంగా పాక్ పక్కలో బల్లెంగా మారింది. అందుకుభారీ మూల్యం చెల్లించుకుంటూనే ఉన్నాం. ఆనాడే 90వేల మది సైన్యం భారత్ చేతికి చిక్కినా.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి పట్టుబట్టలేదు. అనేక విషయాలను అలాగే వదిలేశాం. ఇలా చేయడంతో ఇంతకాలం మనం ఎన్నో ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎంతగా అంటే మొన్నటికి మొన్న పాక్ ఉగ్రమూకలు పహల్గామ్‌లో అమాయకులైన హిందువులు 27మందిని అమానుషంగా కాల్చి పారేశారు. హిందువా కాదా అని తేల్చుకుని మరీ కాల్చారు. ఇంతకన్నా దారుణం మరోటి లేదు. భారత్‌ను చీల్చుకుని పుట్టుకొచ్చిన పాక్, బంగ్లాలు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన చందాన వ్యవహరిస్తున్నాయి. వారికి సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సిన సమయంలో ఇప్పుడు భారత ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుని ఆపరేషన్ సింధూర్‌ను అమలు చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు, పాక్ భూభాగంలోని మె–ుత్తం 9 ఉగ్రస్థావరాల పై అర్ధరాత్రి దాటిన తరవాత విరుచుకుపడి దాడులు చేసింది. అరగంటలోపే లక్ష్యాన్ని పూర్తి చేసింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. అందరూ నిద్రపోతున్న వేళ..ఎలాంటి అలజడి లేకుండా భారత సైన్యం లక్ష్యం పూర్తి చేసింది. మూడో కంటికి తెలియకుండా...ఇంతకాలం భారత్ ఏంచేస్తుందో కూడా ఊహకందని విధంగా దాడులతో సమాధానం ఇచ్చింది. ఇది ఇంతటితోనే ఆగుతుందని అనడానికి లేదు. పాక్ నుంచి వచ్చే ప్రతిస్పందన ఆధారంగా మన దాడులు మరింతగా ఉండే అవకాశం లేకపోలేదు. దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యాక అక్కడ ప్రశాంత వాతావణం ఏర్పడి, పర్యాటకం మళ్లీ పురివిప్పింది. దీనిని చెడగొట్టే లక్ష్యంతో పాక్ కుట్రలు పన్నుతోంది. అవకాశం దొరికినప్పుడల్లా కాశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై లేవనెత్తుతోంది. దరిమిలా ఉగగ్రవాద గ్రూపులు పెట్రేగుతున్నాయి. బిజెపి అధికరాంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులకు పాలుపోవడం లేదు. కాశ్మీర్‌లో ఉగ్రవాదు ఏరివేతతో పాటు దేశానికి రావణకాష్టంలా రగులుతున్న కాశ్మీర్‌కు చికిత్స చేయడం ద్వారా బిజెపి సాహసోపేత చర్యలకు పూనుకుంది. అక్కడ మళ్లీ పచ్చదనం వెల్లివిరిసింది. స్వేచ్ఛగా పౌరులు అక్కడకు వెళ్లడం అలవాటు చేసుకున్నారు. అయితే వక్రబుద్ధితో ఉన్న పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి ఉసిగొల్పింది. ఈ క్రమంలో జరిగిన దాడే పహల్గామ్ ఊచకోతగా చూడాలి. ఇక ఎంతమాత్రం ఉపేక్షించమని భారత్చేసిన హెచ్చరికతో పాక్ దారికి రావాలి. లేకుంటే ప్రపంచ పటంలో పాక్ ఆనవాళ్లు కూడా ఉండవని గుర్తించాలి.

# లంకాదహనంలాగా సైన్యం దాడులు

## ఆపరేషన్ సిందూర్‌పై రక్షణమంత్రి రాజ్‌నాథ్



**న్యూఢిల్లీ, మే 7:** ఆపరేషన్ సిందూర్‌ను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లంకాదహనంతో పోల్చారు. హనుమాన్ లంకా దహనం చేసినట్లే.. మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాక్‌లోని ఉగ్రదాడుల శిబిరాలపై భారత్ బుధవారం వేకువ జామున దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 50 బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సైనికులు రాత్రి అద్భుత పరాక్రమం ప్రదర్శించారన్నారు. మన సైనికులు రాత్రి ఒక చరిత్ర సృష్టించారన్నారు. సాధారణ పౌరులకు ఎలాంటి సిబ్బంది లేకుండా దాడులు చేశారన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్తిసన్‌కు గట్టి సమాధానం ఇచ్చామన్నారు. ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి సత్తాచాటారన్నారు. పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేతమైన దాడి చేశారని.. సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. ధైర్య సాహసాలు ప్రదర్శించిన సైనికులకు అభినందనలు తెలిపారు. సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి రాజ్‌నాథ్ సింగ్ ధన్యవాదాలు చెప్పారు. పహల్గాంలో అమాయకులను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారని ఆరోపించారు. పహల్గాంలో అమాయక పౌరులను చంపిన వారినే మట్టుబెట్టినట్లు పేర్కొన్నారు. శత్రువకు సరైన బుద్ధి చెబుతామన్నారు. దేశభద్రకు భంగం కలిగించే చర్యలను సహించమన్నారు. ఉగ్రవాద శిబిరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. లంకా దహనం చేసిన హనుమంతుడే మాకు ఆదర్శమని.. హనుమాన్ లంకా దహనం చేసినట్లే మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. భారత్ లక్ష్యం పాకిస్తాన్ కాదని.. ఉగ్రవాదులేనన్నారు.

# పాక్ రేంజర్ల కాల్పుల్లో 10మంది పౌరుల మృతి

## ఆర్మీ సెలవులను రద్దు చేసిన రక్షణశాఖ



**న్యూఢిల్లీ, మే 7:** పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిపై భారత బలగాలు దీటుగా స్పందించాయి. 'ఆపరేషన్ సిందూర్' పేరిట తొమ్మిది ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడ్డారు. ఈ దాడి తర్వాత కూడా పాక్ రేంజర్లు విచక్షణారహితంగా కాల్పులు జరుపుతున్నారు. బుధవారం కూడా పాక్ రేంజర్లు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 15 మంది భారత పౌరులు మృతి చెందగా.. 43 మంది గాయపడినట్లు భారత ఆర్మీ వెల్లడించింది. పూంఛ్, తంగ్ధర్ సెక్టార్లలో గత రాత్రి నుంచి పాక్ బలగాల కాల్పులు కొనసాగుతున్నాయని పేర్కొంది. సాధారణ నివాస ప్రాంతాలే లక్ష్యంగా పాక్ బలగాల కాల్పులకు పాల్పడుతోంది. ఈ తరుణంలో కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సెలవులో ఉన్న సిబ్బందిని వెనక్కి రప్పించాలని పారా మిలిటరీ బలగాలకు అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. గత నెలలో విహార యాత్రకు వెళ్లిన పర్యాటకులపై పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేసి 26 మంది ప్రాణాలు తీశారు. అప్పటినుంచే పాకిస్థాన్‌పై అన్నివైపులా భారత్ ఒత్తిడి తీసుకురావడం ప్రారంభించింది. ఇప్పుడు ఉగ్రస్థావరాలపై భారత సైన్యం దాడి చేయడంతో దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారిపోయింది. ఉగ్రవాదులకు సరైన గుణపాఠం చెప్పారంటూ కేంద్ర ప్రభుత్వాన్ని, భద్రతా బలగాలను ప్రశంసిస్తున్నారు.

# ఆపరేషన్ సిందూర్ సరైన పేరు

## ఉగ్రమూకలపై దాడితో అమరుల ఆత్మశాంతి

## దాడిలో మరణించిన వినయ్ నర్వాల్ సతీమణి హిమాన్షీ



**న్యూఢిల్లీ,మే 7:** పాక్ ఉగ్రమూకపై భారత ప్రభుత్వం చేపట్టిన మిలిటరీ యాక్షన్‌కు 'ఆపరేషన్ సిందూర్' సరైన పేరని.. పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన నేవీ అధికారి వినయ్ నర్వాల్ సతీమణి హిమాన్షీ అభిప్రాయపడ్డారు. ఆమె ఓ ఆంగ్ల మీడియా సంస్థతో మాట్లాడుతూ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకొందని.. భవిష్యత్తులోనూ కొనసాగించి ఉగ్రవాదాన్ని అంతం చేయాలని కోరారు. ఉగ్రవాదాన్ని అంతం చేసి దేశానికి శాంతి తీసుకురావాలన్న లక్ష్యంతోనే నా భర్త రక్షణ దళాల్లో చేరారు. ఇప్పుడు ఆయన లేకపోయినా.. ఆ స్ఫూర్తి మాత్రం ఉంది. అమాయకుల ప్రాణాలు తీసి.. వారి కుటుంబాలను ఛిన్నాభిన్నం చేసిన వారికి పడినశిక్ష చూసి ఆయన ఆత్మ శాంతించి ఉంటుంది. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలి. నాలాంటి పరిస్థితి మరే కుటుంబానికి రాకూడదని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పేరు సరిగ్గా సరిపోయింది. నాకు ఇటీ–వలే పెళ్లయ్యింది. నా జీవితాన్నివారు లాగేసుకొన్నారు. ఒక్క క్షణంలో నా జీవితం తల్లకిందులైంది. నాతోపాటు– చాలా మంది జీవితాలు దెబ్బతిన్నాయి. పురుషులు కూడా తండ్రిని, సోదరుడిని కోల్పోయారని మరోమారు దుఃఖించారు. నేను ఎంత బాధను అనుభవిస్తున్నానో చెప్పలేను. కానీ, ఈ చర్యతో కొంత ఊరట వచ్చింది. ఉగ్రవాదం అంతానికి ఇదే ఆరంభం. పహల్గాం ఉగ్రదాడిలో మృతులకు అమరవీరుల హోదా ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ పై హిమాన్షీ తండ్రి సునీల్ స్వామి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదులు బాధితులను వెళ్లి మోదీకి చెప్పమన్నారు. ఇప్పుడు మోదీజీ చెప్పారు. ప్రభుత్వం ఉగ్రవాదులకు తగిన జవాబు ఇస్తుందని నేను నా కుమార్తెకు చెప్పాను. పాక్‌పై దాడులను తాము స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.

# ఉద్రిక్తతల మధ్య కర్తార్‌పూర్ కారిడార్ మూసివేత

**చండీగఢ్,మే7 :** పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌జిల్లాలో డేరాబాబా నానక్ వద్ద ఉన్న కర్తార్‌పూర్ కారిడార్‌ను బుధవారం మూసివేసినట్లు– సీనియర్ అధికారి తెలిపారు. పంజాబ్‌లో గురుదాస్‌పూర్ జిల్లాలోని డేరాబాబా నానక్ మందిరాన్ని, పాకిస్తాన్‌లోని దర్బార్ సాహిబ్ గురుద్వారాలను కర్తార్‌పూర్ కారిడార్ కలుపుతుంది. ఈ కారిడార్‌ను నిలిపివేశామని, దర్బార్ సాహిబ్ గురుద్వారాను సందర్శించేందుకు యాత్రికులను అనుమతించరని అన్నారు. పాకిస్తాన్‌లోని గురుద్వారాలో ప్రార్థనలు చేసేందుకు బుధవారం ఉదయం పలవురు యాత్రికులు కర్తార్‌పూర్ కారిడార్ చేరుకున్నారు. యాత్రికులందరినీ తిరిగి రావాల్సిందిగా ఆదేశించినట్లు– వెల్లడించారు. గురునానక్ దేవ్ 550వ జయంతి సందర్భంగా 2019, నవంబర్ 9న కర్తార్‌పూర్ కారిడార్‌ను ప్రారంభించారు. గురునానక్ అంతిమ విశ్రాంతి స్థలమైన గురుద్వారాకు అన్ని మతాలకు చెందిన భారతీయ యాత్రికులు ఏడాది పొడవునా వీసా లేకుండా ప్రయాణించేందుకు అనుమతి ఉంది. భారత్ మరియు పాకిస్తాన్‌ల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం.. రోజుకు 5,000 మంది యాత్రికులు గురుద్వారాను సందర్శించవచ్చు.



# పాక్‌పై ఆపరేషన్ సింధూర్

## • ఆర్మీని చూసి గర్విస్తున్నామన్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ, మే 7:** ఆపరేషన్ సిందూర్ ను చేపట్టిన భారత ఆర్మీని చూసి గర్విస్తున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రస్థావరాలపై భారత బలగాల దాడుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్ తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉగ్ర స్థావరాలపై ఉక్కుపాదం మోపిన భారత సాయుధ దళాలను చూసి గర్విస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఇక, ఆపరేషన్ సిందూర్ పై ఖర్గే మాట్లాడుతూ.. దేశ రక్షణ విషయంలో సైనికులు తీసుకొనే ప్రతి నిర్ణయానికీ కాంగ్రెస్ మద్దతు ఉంటుందని తెలిపారు.దేశ రక్షణ కోసం మనమంతా ఐక్యంగా ఉండాలని ఖర్గే అన్నారు. కాగా, భారత సాయుధ దళాలు.. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని బహవల్‌పూర్‌లోని జైష్–ఎ–మొహమ్మద్ ప్రధాన స్థావరంతోపాటు– మురిద్కేలోని లష్కరే–ఎ–తోయిబా వంటి 9 ఉగ్రవాద స్థావరాలను మిస్సైల్స్‌తో విరుచుకుపడ్డాయి. భారత సైనికుల దాడుల్లో భారీగా ఉగ్రవాదులు మరణించినట్లు సమాచారం.

# ఆపరేషన్ సిందూర్‌పై రష్యా స్పందన

## పరస్పర చర్చలతో సమస్యలు పరిష్కరించుకోండి

**మాస్కో, మే 7:** ఉగ్రమూకలపై భారత్ ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ పై రష్యా స్పందించింది. ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించిన రష్యా భారత్, పాకిస్థాన్ చర్చలతో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించింది. సిమ్లా ఒప్పందం, లాహూర్ డిక్లరేషన్ ఆధారంగా ఇరు దేశాలు సమస్యను పరిష్కరించుకోవాలని కోరింది. 21వ శతాబ్దంలో రక్తం చిందించడం ఆమోదయోగ్యం కాదని అభిప్రాయపడింది. పాకిస్తాన్‌లోని బహవల్‌పూర్‌లోని సుభాన్ అల్లా మసీదుపై భారతదేశం జరిపిన దాడిలో తన కుటుంబంలోని 10 మంది సభ్యులు నలుగురు సన్నిహితులు మరణించారని పాకిస్తాన్‌లో నివసిస్తున్న మౌలానా మసూద్ అజార్ ప్రకటించాడు. అతను నాయకత్వం వహిస్తున్న ఉగ్రవాద సంస్థ జైష్–ఎ–మొహమ్మద్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో, మృతుల్లో అతని అక్క, ఆమె భర్త, అతని మేనల్లుడు, అతని భార్య, మేనకోడలు ఇంకా అతని కుటుంబంలోని ఐదుగురు పిల్లలు ఉన్నారని పేర్కొంది. ఈ దాడిలో అజార్ సన్నిహితులు ముగ్గురు, వారిలో ఒకరి తల్లి మరణించారని కూడా ఆ బృందం తెలిపింది. ఇలా ఉండగా, ఫిబ్రవరి 2019లో జెఎం భారత్ లో ఆత్మాహుతి బాంబు దాడి చేసింది. ఇది భారత పాలిత కాశ్మీర్‌లో 40 మంది సైనికులను పొట్టనపెట్టుకుంది. ఇక తాజాగా పహల్గాం దాడి తర్వాత భారత్ యుద్ధం చేసి ఉగ్రమూకను అంతం చేయాలని కంకణం కట్టు–కుని ముందుకు సాగుతోంది.

# భారత్ ఓపికను పరీక్షించిన పాక్

**ఉగ్రదాడులతో ఉపేక్షించరాదని నిర్ణయం**

**ఉగ్రమూకల శిక్షణ స్థావరాల సమాచారం సేకరణ**

**లక్షిత దాడులనుసురక్షితంగా పూర్తి చేసేలా వ్యూహం**



**న్యూఢిల్లీ, మే 7:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సింధూరంతో దాడులు చేసి వందమంది ఉగ్రమూకలను మట్టుబెట్టింది. ఇంతకాలం ఎంతో ఓపికగా ఉంటున్న క్రమంలో పాక్ తీరుతో భారత్‌కు సహనం నశించింది. ఆ ఉగ్రమూక అమాయకుల ప్రాణాలు తీయడమే కాక.. మా ప్రధానికి వెళ్లి చెప్పండనడంతో ఇక వారిని ఏమాత్రం ఉపేక్షించకూడదని నిర్ణయించుకొంది. పఠాన్ కోట్ నుంచి రియాసీ దాడి వంటి పెద్ద కుట్రలకు కేంద్రాలుగా నిలిచిన శిక్షణ శిబిరాలను మెంతుంగా నేలమట్టం చేసింది. ఇక్కడి స్థావరాల గుట్టును భారత్ నిఘా వర్గాలు ఎప్పటినుంచో సేకరించి పెట్టాయి. మొత్తం స్థావరాల గుట్టును పసిగట్టారు. అందుకే లక్షిత దాడులు చురుకుగా చేయగలిగారు. బహవల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్. ఇది సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది. జైషే మహ్మద్‌కు దీనిని ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలు ఇక్కడే పురుడు పోసుకున్నాయి. మసూద్ అజార్ సన్నిహితులు ఈ కేంద్రం నుంచి ఆత్మాహుతి దాడులకు శిక్షణ ఇవ్వడం, వ్యూహాలు పన్నడం వంటివి చేశారు. దీనిని జైషే చీఫ్ మసూద్ ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబసభ్యులు కూడా దీనిలో ఉంటున్నారు. 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దఎత్తున లష్కరే క్యాడర్ ఇక్కడ నివాసం ఉంటోంది. వీరిలో కమాండర్లు, శిక్షకులు ఉన్నారు. లష్కరేలో చేరిన వారిని ఇక్కడ తరచూ హాఫీజ్ సయీద్ వచ్చి ఆహ్వానం పలుకుతాడు. ఇక్కడ అత్యధికంగా 250 మందికి ట్రైనింగ్ ఇచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయి. ఎప్పుడూ 50-100 మంది ఉంటారు. ఫిజికల్ శిక్షణతోపాటు-.. జీపీఎస్ వాడటం, మ్యాప్ రీడింగ్, ఆయుధ వినియోగం, ప్రత్యేకమైన ఆయుధాల వాడకంపై శిక్షణ ఇస్తారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ కార్యకలాపాలు కూడా ఇక్కడ చురుగ్గానే ఉంటాయి. వీరికి అవసరమైన ఆయుధాలను పాక్ సైన్యం సమకూరుస్తుంది. ముజఫరాబాద్‌లోని సైద్నా బిలాల్ ఉగ్ర స్థావరం. పీఓకేలోని జైషే ప్రధాన కేంద్రాల్లో ఇది ఒకటి. ముఫ్తీ అస్గర్ ఖాన్ కశ్మీరీ దీనికి అధిపతి. భారత్ నుంచి పారిపోయిన.. ఆసిక్ నెంగ్రూ, జైషే కమాండర్ అబ్దుల్ జిహాదీలు కూడా ఈ క్యాంప్‌ను వాడుకొన్నారు. ముజఫరాబాద్ రెడ్‌ఫోర్ట్‌కు ఎదురుగా ఉంటుంది. ఇక్కడికి వచ్చేవారికి పాక్ ఎస్ఎస్‌జీ కమాండోలు శిక్షణ ఇస్తారు. జమ్మూకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను తరలించేందుకు వీలుగా దీన్ని రవాణా క్యాంప్‌గా నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎప్పుడూ 50-100 మంది ఉగ్రవాదులు ఉంటారని సమాచారం. మురిద్కేలోని మర్కాజ్ తోయిబా. సరిహద్దుకు 30 కిలోమీటర్ల దూరంలోని లష్కరే క్యాంపు కార్యాలయం ఇది. దాదాపు 82 ఎకరాల్లో ఏర్పాటు- చేసిన ఉగ్ర క్యాంపస్ ఇది. ఇందులో మదర్సా, మార్కెట్ వంటివి కూడా ఉన్నాయి. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడంలో ఈ క్యాంపస్‌దే కీలక పాత్ర. ఇది లష్కరే హెడ్‌క్వార్టర్‌గా పనిచేస్తోంది. దాదాపు 1000 మంది వరకు ముష్కరులు ఇక్కడ ఉగ్ర శిక్షణ పొందుతున్నారు. దీని నిర్మాణానికి 2000 సంవత్సరంలో అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్ 10 మిలియన్ డాలర్లు డొనేషన్‌గా ఇచ్చాడు. 26/11 ఉగ్రదాడికి పాల్పడిన దుర్మార్గుల్లో ఒకడైన అజ్మల్ కసబ్‌కు ఇక్కడే శిక్షణ ఇచ్చారు. ఈ దాడి కుట్రదారులు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ, తహవ్వూర్ రాణా ఈ కేంద్రాన్ని సందర్శించారు. లష్కరే సిద్ధాంతకర్తలు అమిర్ హమ్జా, అబ్దుల్ రెహ్మాన్ అబ్ది, జాఫర్ ఇక్బాల్ ఈ ప్రాంగణంలోనే నివాసం ఉంటున్నారు. లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్, జకీర్ రహ్మాన్ లఖ్వీలకు ఇక్కడ ఇళ్లు ఉన్నాయి. తెహ్రా కలాన్‌లోని సర్జల్ క్యాంప్. జైషే మహ్మద్ ఉగ్ర స్థావరం ఇది. దీన్ని కూడా జమ్మూకశ్మీర్ లోకి ఉగ్రవాదులను పంపించేందుకు ఉపయోగిస్తున్నారు. భారత్‌లోని సాంబా సెక్టర్‌కు కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. భారత్‌లోకి రహస్య సొరంగాలు తవ్వేందుకు ఇది కేంద్రంగా ఉంది. షకర్‌గర్ ప్రాంతాన్ని లష్కరే, జైషేలు సొరంగాల నెట్‌వర్క్‌గా మార్చేశాయి. భారత్‌లోకి ఆయుధాలు, మత్తు పదార్థాలు రవాణా చేసేందుకు ఇది ప్రధాన లాంచ్‌ప్యాడ్. ఇక్కడ కంట్రోల్ రూమ్ కూడా ఉంది. వీటిల్లో హిజ్బుల్ ముజాహిద్దీన్ రేడియో రిసీవర్లు, కమ్యూనికేషన్ సెంటర్లు ఉన్నాయి. జైషే కమాండర్లు ఇక్కడికి వచ్చి వెళుతుంటారు. ఖలిస్థాన్ -టైగర్ ఫోర్స్‌కు ఇక్కడ పారా ÷-లగైడింగ్‌లో శిక్షణ కూడా ఇచ్చారు. పఠాన్ కోట్ ఎయిర్ బేస్‌పై దాడి చేసిన ఉగ్రవాదులకు జైషే కమాండర్ షాహిద్ లతీఫ్ ఇక్కడే బ్రెయిన్ వాష్ చేశాడు. సియల్‌కోట్‌లోని మెహ్మూనా జోయా క్యాంప్. అంతర్జాతీయ సరిహద్దుకు 15 కి.మీ. దూరంలో ఉన్న హిజ్బుల్ ముజాహిద్దీన్ శిబిరం ఇది. దీనికి చుట్టూ నివాస భవనాలు ఉన్నాయి. దీనికి మోహద్ ఇర్ఫాన్ ఖాన్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇతడు 1995లో జమ్మూలోని మౌలానా ఆజాద్ స్టేడియంలో వరుస పేలుళ్లకు పాల్పడ్డాడు. నాడు గవర్నర్ కేవీ కృష్ణారావు త్రుటిలో ఈ దాడుల నుంచి బయటపడ్డారు. ఈ ఉగ్ర స్థావరంలో దాదాపు 50 మంది ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు- ఉన్నాయి. ఎల్లప్పుడూ ఇక్కడ దాదాపు 20-25 మంది ఉంటారు. బర్నాలలోని మర్కాజ్ అహ్లే హదిత్ ఉగ్ర స్థావరం. ఇది లష్కరే తోయిబా ఉగ్ర క్యాంప్. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని భింబెర్ జిల్లాలో ఉంది. ఇక్కడ 150 మందికి శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు- ఉన్నాయి. ఎప్పుడూ కనీసం 40 మంది ఉంటారు. ఈ కేంద్రాన్ని లష్కరే కమాండర్ ఖాసీం గుజ్జర్, అనాస్‌జరార్ నిర్వహిస్తున్నారు. ప్రూంఛ్ - రాజౌరి - రియాసీ సెక్టార్‌లోకి లష్కరే ఉగ్రవాదులు, ఆయుధాలను పంపించేందుకు దీన్ని వినియోగిస్తున్నట్లు సమాచారం. కోట్లిలోని మర్కాజ్ అబ్బాస్ ఉగ్ర స్థావరం. నియంత్రణ రేఖకు 35 కి.మీ. దూరంలో ఈ క్యాంప్ ఉంది. కోట్లీ- మిలిటరీ క్యాంప్‌నకు కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో దీనిని నిర్వహించడం గమనార్హం. ఇక్కడ 125 మంది శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు- ఉన్నాయి. ఏ సమయంలోనైనా కనీసం 50 మంది ఉంటారు. హాఫీజ్ అబ్దుల్ షకూర్ అలియాస్ ఖారీజరార్ ఈ కేంద్రానికి హెడ్. జైషే వ్యవస్థాపక సభ్యుల్లో ఒకడు. గతంలో హర్కత్ ఉల్ ముజాహిద్దీన్‌లో పనిచేశాడు. 2016 నగ్రోటాలోని బాలెనీ ఆర్మీ క్యాంప్‌పై దాడిలో ఇతడి హస్తం ఉన్నట్లు- ఎన్ఐఏ వెల్లడించింది. పఠాన్‌కోట్ ఉగ్రదాడి తర్వాత జైషే తన ఆయుధాలు, మందుగుండును దశాకా మర్కజ్ నుంచి తరలించి ఇక్కడ నిల్వ చేయడం మొదలుపెట్టింది. అవసరమైనప్పుడు షకూర్ స్వయంగా ఆయుధాలను తన వాహనంలో సియాల్‌కోట్‌కు తరలిస్తాడు. 2023 ఏప్రిల్ 20న పూంఛ్‌లో జరిగిన దాడులకు, జూన్ 24న బస్సులో ప్రయాణిస్తున్న అమాయక యాత్రికులపై దాడికి ఇక్కడి ఉగ్రవాదులే కారణం అని సమాచారం. కోట్లిలోని మస్కర్ రహీల్ షహీద్. పీఓకేలో హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన స్థావరం ఇది. దాదాపు 200 మందికి ఉగ్ర శిక్షణ ఇచ్చేలా దీనిని నిర్మించారు. ప్రస్తుతం అక్కడ 30 మంది వరకు ఉండొచ్చని అంచనా. తుపాకీల వినియోగం, శారీరక దృఢత్వంపై శిక్షణ ఇస్తారు. దీంతోపాటు- బోర్డర్ యాక్షన్ టీ-మ్, స్నైపింగ్ -టె-క్నిక్‌లు కూడా నేర్పిస్తారు. ఉగ్ర విద్యార్థులను కొండల్లోకి తీసుకెళ్లి.. పర్వత యుద్ధ తంత్రాల్లో శిక్షణ ఇస్తారు. హిజ్బుల్ చీఫ్ సయ్యద్ సలాహుద్దీన్ దీనికి అధిపతి. అతడే కొత్త ఉగ్రవాదులకు ఇక్కడ స్వాగతం పలుకుతాడని పేరుంది. అంతేకాదు శిక్షణను కూడా అతడే పర్యవేక్షిస్తాడు. కొండల ప్రాంతంలో ఉండే ఈ క్యాంప్‌లో నాలుగు గదులు, బ్యారక్‌లు ఉన్నాయి. వీటిలో పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఉన్నట్లు- సమాచారం. వీటితోపాటు- ఉగ్రవాదులకు బ్రెయిన్ వాష్ చేసేందుకు అవసరమైన ప్రచార సామగ్రి పెద్దఎత్తున ఇక్కడ నిల్వ చేస్తారు. ముజఫరాబాద్ లోని షవాయ్ నాలా క్యాంప్. ఇది 2000 సంవత్సరం నుంచి పనిచేస్తోంది. దీనికి హుజైఫా బిన్ యెమెన్, బైత్ ఉల్ ముజాహిద్దీన్ అనే పేర్లు కూడా ఉన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తంగ్ధర్ సెక్టార్‌లో సరిహద్దుకు 30 కిలోమీటర్ల పరిధిలో షవాయ్ లష్కరే క్యాంప్ ఉంది. ఈ ముఠాకు కీలకమైన క్యాంప్ ఇది. లష్కరే కమాండర్ అబు దుజానా దీనికి ఇన్‌ఛార్జి.

# భారత్ మాతాకీ జై..మేమంతా మీ వెంటే

**సైన్యానికి బాసటగా నిలిచిన చిత్రరంగం**

**సింధూరం తిలకమే కాదు..అచంచల సంకల్పానికి చిహ్నం**

**ఆలోచింప చేస్తున్న మోహన్ లాల్ పోస్ట్**



**న్యూఢిల్లీ, మే 7:** పహల్గాం ఉగ్ర దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంటోంది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. పహల్గాం మృతులకు న్యాయం చేసేందుకే ఈ దాడులు చేసినట్లు- కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ తెలిపారు. దీంతో ప్రస్తుతం సోషల్ మీడియా అంతా భారత సైన్యానికి జేజేలు పలుకుతోంది. 'భారత్ మాతా కీ జై', 'మేమంతా మీ వెంటే' అంటూ నెటిజన్‌లు, ప్రముఖులు పోస్ట్‌లు పెడుతున్నారు. తాజాగా మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్ పెట్టిన పోస్ట్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మేం సిందూరాన్ని సంప్రదాయ తిలకంగా మాత్రమే కాదు.. మా అచంచలమైన సంకల్పానికి చిహ్నంగా కూడా ఉపయోగిస్తాం. మాకు ఎన్ని సవాళ్లు ఎదురైనా.. నిర్భయంగా, గతం కంటే బలంగా వస్తాం. భారత సైన్యం, నౌకాదళం, వైమానిక దళం, బీఎస్ఎఫ్‌లోని ప్రతీ ధైర్యవంతుడికి వందనాలు. మీ అందరి ధైర్యం మా గర్వాన్ని మరింత పెంచుతుంది. మిమ్మల్ని చూసి దేశమంతా గర్విస్తోంది. జైహింద్ అని మోహన్‌లాల్ పోస్ట్ పెట్టారు. 'ఆపరేషన్ సిందూర్'పై సినీ ప్రముఖులు కూడా స్పందించారు. ఉగ్రదాకి తగిన న్యాయం జరిగింది. మేరా భారత్ మహాన్. సైనికులకు సెల్యూట్ అని మహేశ్‌బాబు పేర్కొన్నారు. మన ఆర్మీ క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తున్నా. జైహింద్ అంటూ ఎన్టీఆర్ పోస్ట్ చేశారు. రియల్ హీరోలకు సెల్యూట్. దేశం కోసం ఇండియన్ ఆర్మీ ఏం చేయగలదో 'ఆపరేషన్ సిందూర్'తో మరోసారి రుజువైంది. దేశం గర్వపడేలా చేశారు. జైహింద్ అని నటుడు మమ్ముట్టి తెలిపారు.సాయుధ దళాలు ఒక్క-టైన వేళ.. గర్వంగా ఉంది. భారత ప్రభుత్వం తీసుకున్న వ్యూహాత్మక సైనిక చర్యను అభినందిస్తున్నానని కమల్ హాసన్ అన్నారు. జైహింద్.. ఆపరేషన్ సిందూర్ అంటూ నాని పోస్ట్ చేశారు. పహల్గాం ఉగ్రదాడికి సమాధానం 'ఆపరేషన్ సిందూర్'. జైహింద్ అని కల్యాణ్‌రామ్ లన్నారు. ఇదీ భారతసైన్యం.. జైహింద్ అని శివ కార్తికేయన్ ప్రకటించారు. 'ఆపరేషన్ సిందూర్' కలిసి నిలబడదామంటూ ప్రముఖుల పోస్ట్‌లు.. పెట్టారు.

# ఆపరేషన్ సిందూర్..బలగాలకు పవన్ సెల్యూట్

**మోడీ నాయకత్వంలో ఉగ్రవాదం అంతానికి బాసట**

**సైనిక చర్యలపై ఎవ్వరూ అతిక్రమించి పోస్టులు పెట్టరాదు**

**పెడితే ఖబర్దార్ అని హెచ్చరించిన పవన్ కళ్యాణ్**



**హైదరాబాద్, మే 7:** పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా భారత బలగాలకు పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యలను పవన్ కల్యాణ్ ప్రశంసించారు. పాకిస్తాన్‌పై ప్రధాని మోదీ చర్యలు అభినందనీయమని పవన్ కల్యాణ్ సెల్యూట్ చేశారు. మరోసారి భారతదేశాన్ని తల ఎత్తుకునేలా ప్రధాని మోదీ చేశారని పవన్ కల్యాణ్ కొనియాడారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు. మోదీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామన్నారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం, ఉగ్రవాద చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సమయంలో మౌనంగా ఉండడం మంచిందని తెలిపాడు. అలాగే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు తప్పుడు పోస్టులు పెట్టే ఆకతాయిలకు వార్నింగ్ ఇచ్చాడు. సైన్యం యుద్ధం చేస్తున్న సమయంలో పౌరులుగా దేశ ప్రజలందరూ తమ వంతు పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక వ్యాఖ్యలు చేసేవారిని ఎదుర్కోవాలని, వారిని న్యాయస్థానం ముందు నిలబెట్టాలని, సైబర్ క్రైమ్ విభాగాలకు సమాచారం అందించి వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఎవరైనా దేశ వ్యతిరేకంగా, యుద్ధానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని, దేశంపై బయటి నుండి లేదా లోపలి నుండి ఎలాంటి దాడి జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు దేశ భద్రత గురించి అవగాహన లేకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన సూచించారు. దేశ సరిహద్దులను ఎలా కాపాడాలో వారికి తెలియదని, కాబట్టి జాతీయ భద్రత గురించి తెలియకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన అన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ చేసిన దాడులు గర్వించదగ్గ విషయమని పవన్ కల్యాణ్ అన్నారు. పహల్గాం ఘటనకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురుచూసిందని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రక్షణ దళాలు దీటుగా పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేసి బుద్ధి చెప్పాయన్నారు. పహల్గాంలో హిందువులా?కాదా? అని అడిగి మరీ ఉగ్రవాదులు చంపారు. దేశం మొత్తం పుట్టెడు దుఃఖంలో ఉంది. మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై యుద్ధం జరుగుతోంది. ఈ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయం పట్ల అందరం గర్వించాలి.. అండగా నిలవాలి. చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు ఆయన పోరాటం ఆగదు. పాకిస్థాన్‌కు మద్దతుగా ఆలోచించే నాయకులు తమ వైఖరి మార్చుకోవాలి. భారత సైన్యాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ అన్నారు.

# పాక్‌తో యుద్ధ పరిస్థితులు

**ప్రధాని మోడీ విదేశీ పర్యటనలురద్దు**



**న్యూఢిల్లీ, మే 7 :** పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో భారత ప్రధాని మోడీ చేపట్టాల్సిన పలు విదేశీ పర్యటనలు రద్దయ్యాయి. రద్దుకు గల కారణాలను కేంద్రం వెల్లడించినప్పటికీ దేశీయ అంశాలకు ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా విదేశీ పర్యటనలు రద్దైనట్టు- తెలుస్తోంది. ఈ నెలలో క్రోయేషియా, నార్వే, నెదర్‌ల్యాండ్స్ పర్యటించాల్సి ఉండగా ఇది రద్దైంది. మరో రెండు రోజుల్లో చేపట్టాల్సిన రష్యా పర్యటనను కూడా ప్రధాని మోదీ రద్దు చేసుకున్నారు. నాజీలపై సోవియట్ యూనియన్ విజయాన్ని పుస్కరించుకుని మే 9 విక్టరీ డే వేడుకలు నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొనాల్సి ఉండగా పర్యటన చివరి నిమిషంలో రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఈ విషయాన్ని రష్యా ప్రతినిధి కూడా ధ్రువీకరించారు. భారత్ తరపున మరో అధికారి హాజరు కావొచ్చని అన్నారు. పహల్గాం దాడికి కారణమైన పాక్ ఉగ్రమూకలను అంతమొందించేందుకు భారత్ దయాది దేశంలోని ఉగ్రస్థావరాలపై సైనిక దాడులు బుధవారం అర్ధరాత్రి1.44 గంటలకు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం తొమ్మిది స్థావరాలపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో 70కి పైగా ఉగ్రవాదులు అంతమయ్యారు. జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్ కుటు-ంబసభ్యులు 10 మంది కూడా అంతమయ్యారు. ఇదిలా ఉంటే, ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో భారత ప్రధాని మోదీ రాష్ట్రపతి ముర్ముతో సమావేశమయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అంతకుమునుపు, కేబినెట్ సమావేశంలో పాల్గొన్న ప్రధాని పరిస్థితిని సమీక్షించారు. ఇక పహల్గాం బాధితుల తరుపున ప్రతీకారం తీర్చుకున్న త్రివిధ దళాలను దేశప్రజలు ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ప్రముఖులు మొదలు సామాన్యులకు సోషల్ మీడియావేదికగా సెల్యూట్ చేస్తున్నారు. ప్రధాని మోదీ కూడా త్రివిధ దళాలను, కేబినెట్‌ను ఈ సందర్భంగా ప్రశంసించారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ప్రభావం చూపని ఆపరేషన్ సిందూర్**




**ముంబయి, మే 7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఓ వైపు పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరిట నిర్వహించిన దాడులు మన మార్కెట్లపై పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. భారత్ కేవలం ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకోవడంతో పాటు ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితుల్లో పాక్ ఈ సమస్యను మరింత జఠిలం చేయక పోవచ్చన్న అంచనాలు ఇందుకు తోడయ్యాయి. విదేశీ మదుపర్ల కొనుగోళ్లు, డాలర్ బలహీనడడం అమెరికా, చైనాలో వృద్ధి నెమ్మదించడం, క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం వంటివి మన మార్కెట్లకు పాజిటివ్ అంశాలుగా మారాయి. ఈ కారణంగానే భారత్- పాక్ ఉద్రిక్తతలు పెద్దగా ప్రభావం చూపలేదు. ఆరంభంలో ఓ నష్టాలు చవిచూసినప్పటికీ.. తర్వాత స్వల్ప శ్రేణిలో కదలాడిన చివరికి లాభాల్లో ముగిశాయి. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ దాడులకు పాల్పడిందన్న వార్తల నేపథ్యంలో సెన్సెక్స్ ఉదయం 79,948.80 పాయింట్ల వద్దనష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 80,844.63 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. 105.71 పాయింట్ల నష్టంతో 80,746.78 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 34 పాయింట్ల లాభంతో 24,414.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 41 పైసలు క్షీణించి 84.81గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, ఎటర్నల్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ షేర్లు లాభపడ్డాయి. ఏషియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, ఐటీ-సీ, రిలయన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 62 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు ధర 3,383 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మరోవైపు మన భద్రతా బలగాలు చేపట్టిన దాడుల కారణంగా పాక్ స్టాక్ మార్కెట్ కుదేలైంది. పాకిస్థాన్ స్టాక్ మార్కెట్ ఇండెక్స్ కరాచీ-100 ఆరంభంలో దాదాపు 6 శాతం నష్టంతో 6,272 పాయింట్లు- పతనమైంది. తర్వాత కోలుకుంది. మన మార్కెట్లు- ముగిసే సమయానికి 3470 పాయింట్ల నష్టంతో (3.09 శాతం) 110,063 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం భారత్ నుంచి ఎప్పుడైనా ప్రతిఘటన ఎదురు కావొచ్చన్న అంచనాలతో ఇప్పటికే ఆ సూచీ దాదాపు 3.7 శాతం మేర నష్టపోయింది. తాజా దాడితో మరో మాస్టర్ స్ట్రోక్ తగిలింది.


# ఓ వైపు ఆపరేషన్ సింధూర్

**మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్**

న్యూఢిల్లీ, మే 7: పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్న వేళ... 'ఆపరేషన్ సిందూర్'పేరిట భారత్ మెరుపు దాడులతో గట్టి సమాధానం ఇచ్చింది. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ తామూ దాడులు చేస్తామని ప్రేలాపనలు పేలుతోంది. మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సంక్షోభ సమయంలో పౌరులు ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో అన్న అంశంపై అవగాహన కల్పించాలని కేంద్రహోం శాఖ నిర్ణయించింది. దానిలో భాగంగా దేశవ్యాప్తంగా సాయంత్రం నాలుగు గంటలకు మాక్ డ్రిల్స్ ప్రారంభమయ్యాయి. ఈ మాక్ డ్రిల్స్‌లో పాల్గొనాలని ఆయా జిల్లా అధికార యంత్రాంగాలు, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోమ్‌గార్డ్స్, ఎన్‌సీసీ కోర్, ఎన్ఎస్ఎస్, నెహ్రూయువ కేంద్ర సంఘటన్, కాలేజ్‌లు, స్కూల్ విద్యార్థులకు ఇప్పటికే కేంద్రం పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లోని 259 లొకేషన్లలో మాక్ డ్రిల్స్ నిర్వహించారు. దాదాపు 50 సంవత్సరాల తర్వాత దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ చేపట్టడం గమనార్హం. కార్గిల్ యుద్ధ సమయంలో అవి సరిహద్దు జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ వంటి సరిహద్దు రాష్ట్రాలకే పరిమితం అయ్యాయి. ఈ సారి మాత్రం దేశవ్యాప్తంగా కీలక ప్రదేశాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. శత్రు యుద్ధ విమానాలు, క్షిపణులు, డ్రోన్లు దూసుకొస్తున్న వేళ ప్రజల సన్నద్ధత కోసం వీటిని నిర్వహిస్తున్నారు. ఇందులో సైరన్ అత్యంత కీలకమైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సైరన్ మోతలు వినిపించాయి.

# యుద్ధం వద్దు!

## పాక్ క్రికెటర్ల వేడుకోలు



పహల్గామ్ దాడికి భారతదేశం దీటుగా స్పందించింది. భారత వైమానిక దళం పీఓకేలోని 9 ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. ఇందుకు 'ఆపరేషన్ సింధూర్' అని పేరు పెట్టింది. ఈ క్రమంలో భారత క్రికెటర్లు ఈ ప్రతీకార చర్యతో సంతోషంగా ఉన్నారు. మరోవైపు, పాకిస్తాన్ ఆటగాళ్లు మాత్రం కాపాడాలంటూ వేడుకుంటున్నారు. భారతదేశం, పాకిస్తాన్ నుంచి కొంతమంది ఆటగాళ్లు ఈ పరిస్థితిపై ఇన్‌స్టా కథనాల ద్వారా వెల్లడించారు. పీఓకేలో వైమానిక దాడి తర్వాత, గౌతమ్ గంభీర్, వరుణ్ చక్రవర్తి, సురేష్ రైనా వంటి క్రికెట్ స్టార్లు భారత వైమానిక దళం విజయం పట్ల సంతోషంగా ఉన్నారు. 'ఆపరేషన్ సింధూర్' అని ఇన్‌స్టా స్టోరీలో పంచుకున్నారు. కానీ, పాకిస్తాన్ క్రికెటర్ల పరిస్థితి భారతీయులలా లేదు. వాళ్ల ఇన్‌స్టా స్టోరీ చూస్తుంటే, యుద్ధం అనే పేరు వింటేనే భయపడుతున్నట్లు అనిపిస్తుంది. పాకిస్తాన్ ఆల్ రౌండర్ హసన్ అలీ తన ఇన్‌స్టా స్టోరీలో – యుద్ధం పరిష్కారం కాదు, శాంతియే పరిష్కారం అంటూ రాసుకొచ్చాడు. మేం శాంతిని కోరుకుంటున్నాం, యుద్ధం కాదంటూ తేల్చేశాడు. పాకిస్తాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ సోహైల్ తన్వీర్ భార్య కోమల్ ఖాన్ కూడా ఒక ఇన్‌స్టాగ్రామ్ కథనాన్ని పోస్ట్ చేసి, యుద్ధం అమాయక పౌరుల ప్రాణాలను తీయడం ద్వారా ఏమి సాధిస్తుంది అంటూ రాసుకొచ్చింది. ఓ అల్లాహ్, పాకిస్తాన్‌ను, మనందరినీ, మన సైనికులను రక్షించు' అంటూ రాసుకొచ్చింది. మాజీ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ఉమర్ అక్మల్ తన ఇన్‌స్టా స్టోరీలో పాకిస్తాన్, పాకిస్తాన్ సైన్యం జిందాబాద్ నినాదాలు చేశాడు. భారత ప్రతీకార ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు జరిగాయి. కానీ, పాకిస్తాన్ మొత్తం భయంతో వణికిపోతోంది. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి భారతదేశం ఈ ప్రతీకారం తీర్చుకుంది. ఏప్రిల్ 22న కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు 28 మంది పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని చంపారు. ఆ సంఘటన తర్వాత దేశవ్యాప్తంగా ఆగ్రహం చెలరేగింది. దీనికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సింధూర్‌కు ప్లాన్ చేసి, సక్సెస్ అయింది.



# ఎట్టకేలకు గెలిచిన చెన్నై..

## కీలక మ్యాచ్‌లో కోల్‌కతా ఓటమి

ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఓటమి పాలైంది. వరుస పరాజయాలతో సతమతమవుతున్న చెన్నై సూపర్ కింగ్స్ ఎట్టకేలకు ఒక విజయం సాధించింది. రెండు వికెట్ల తేడాతో కేకేఆర్‌పై గెలుపొందింది. నాలుగు పరాజయాల తర్వాత చెన్నైకు ఇది తొలి గెలుపు. 12 మ్యాచ్‌ల్లో ఇది మూడో విజయం. ఈ పరాజయంతో కోల్‌కతా ప్లే ఆఫ్స్ అవకాశాలను దాదాపు దూరం చేసుకుంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడ్డాయి

టాస్ గెలిచిన కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే బ్యాటింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడతూ కోల్‌కతా బ్యాటర్లు సమష్టిగా రాణించారు. కెప్టెన్ అజింక్య రహానే (48) మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మనీష్ పాండే (36 నాటౌట్), ఆండ్రూ రస్సెల్ (38), సునీల్ నరైన్ (26) కూడా కీలక పరుగులు చేశారు. దీంతో కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 179 పరుగులు చేసింది. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ మరోసారి సత్తా చాటాడు. ఏకంగా నాలుగు వికెట్లు పడగొట్టాడు. రవీంద్ర జడేజా, అన్షుల్ కాంబోజ్ ఒక్కో వికెట్ తీశారు.

కోల్‌కతా నిర్దేశించిన 180 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నైకు మంచి ఆరంభం లభించలేదు. గత మ్యాచ్ హీరో ఆయుష్ మాత్రే రెండో బంతికే అవుటయ్యాడు. ఆ తర్వాత కాన్వే (0), అశ్విన్ (8), రవీంద్ర జడేజా (19) కూడా త్వరగానే అవుటయ్యారు. 60 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన చెన్నైను బ్రేవిస్ (52), శివమ్ దూబే (45) ఆదుకున్నారు. ఉర్విల్ పటేల్ (31) కూడా కీలక పరుగులు చేశాడు. చివర్లో ధోనీ (17) మరోసారి తన మార్క్ ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో చెన్నై 19.4 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.




# ధోనీ రిటైర్మెంట్ ప్రకటించనున్నాడా?



కెప్టెన్ కూల్‌గా క్రికెట్‌లో గుర్తింపు పొందిన భారత క్రికెట్ మాజీ కెప్టెన్‌గా మహేంద్ర సింగ్ ధోని ఎట్టకేలకు రిటైర్మెంట్ ప్రకటించనున్నాడు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయని.. ఈ సీజన్ చివరి రోజు 'గుడ్‌బై' ప్రకటన చేసే అవకాశం ఉందని చర్చ నడుస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఘోరంగా విఫలమై పాయింట్ల పట్టికలో చివరన నిలుస్తోంది. జట్టు గడ్డు పరిస్థితుల్లో ఉండడం.. ఫామ్‌లో లేకపోవడం వంటి కారణాలతో ఇక ధోనీ వైదొలుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2023లో తన 5వ ట్రోఫీని గెలుచుకున్న తర్వాత ధోని రిటైర్మెంట్ ప్రకటిస్తాడని అందరూ భావించారు. కానీ నాటి నుంచి నేటి వరకు ఇంకా రిటైర్‌మెంట్ ప్రకటించకపోగా క్రికెట్‌లో మాత్రం ఆయన రిటైర్మెంట్ తీవ్ర చర్చ నడుస్తోంది. రెండు సీజన్లుగా ధోనీ తన అభిమానుల కోసం మాత్రమే ఆడుతున్నాడు. చివరి రెండు ఓవర్లలో మాత్రమే బ్యాటింగ్‌కు వచ్చే ధోని ఇప్పటికీ వికెట్ కీపింగ్‌లో ఎప్పటిలాగే చురుగ్గా ఉన్నాడు. బ్యాటింగ్‌లో.. నాయకత్వంలో కూడా ధోనీ విఫలమవుతున్నాడనే చర్చ జరుగుతోంది. ఈ పరిస్థితిలో ధోని తన రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడని విస్తృతంగా చర్చ జరిగింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధోని ఆట చూడటానికి అతడి తల్లిదండ్రులు స్టేడియానికి వచ్చారు. చెన్నైలో జరిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్ కోసం ధోని తల్లిదండ్రులు, భార్య, పాప ప్రత్యక్షమైన విషయం తెలిసిందే. భారత క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా.. ఐపీఎల్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా ఎంఎస్ ధోనీ విజయవంతం సాధించాడు. విజయాలకు పెట్టింది పేరుగా ధోనీ నిలిచాడు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు కెప్టెన్‌గా ఇప్పటివరకు అతను 5 ట్రోఫీలను గెలుచుకున్న విషయం తెలిసిందే. అతను 2024లో తన కెప్టెన్సీని రుతురాజ్ గైక్వాడ్‌కు ఇచ్చాడు. అప్పటి నుంచి ధోనీ చెన్నై తరపున ఆటగాడిగా మాత్రమే కొనసాగుతున్నాడు. చేతి గాయం కారణంగా రుతురాజ్ మొత్తం ఐపీఎల్ నుంచి వైదొలగడంతో ధోని మరోసారి కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాల్సి వచ్చింది. ఐపీఎల్ 2025 సీజన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు వారి అభిమానులకు చేదు జ్ఞాపకంగా మిగిలిపోయేది. మెగా వేలం తర్వాత జట్టు కలయిక సరిగ్గా లేదు. వరుస ఓటములతో ఈ సీజన్‌లో అత్యంత ఘోర ప్రదర్శన చేసింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్‌లో రెండు విజయాలను మాత్రమే నమోదు చేసింది. ఒకటి రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వంలో అయితే.. ఒకటి ధోని నాయకత్వంలో గెలిచింది. ఐపీఎల్‌లో వరుసగా రెండేళ్లుగా ప్లే ఆఫ్ రౌండ్‌కు చెన్నై జట్టుఅర్హత సాధించకపోవడం ఇదే తొలిసారి. ఓటమికి ప్రధాన కారణం రాహుల్ తిరుపతి, విజయ్ శంకర్, దీపక్ హుడాల పేలవమైన ప్రదర్శనగా చర్చ జరుగుతోంది.

# 'ఆపరేషన్ సిందూర్' ఐపీఎల్‌పై చూపనుందా?






2025 ఐపీఎల్ సీజన్ సజావుగా సాగిపోతోంది. ఉత్కంఠ భరిత మ్యాచ్‌లు, కళ్లు చెదిరే సిక్స్‌లతో ఆటగాళ్లు ప్రేక్షకులకు మజానిస్తున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటికే 56 మ్యాచ్‌లు ముగిశాయి. మరో 18 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఐపీఎల్ మే 25 దాకా జరగాల్సి ఉంది. అయితే పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై భారత్ తాజాగా జరిపిన దాడి, ఐపీఎల్ షెడ్యూల్‌పై ప్రభావం చూపనుందని ప్రచారం సాగుతోంది. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ మంగళవారం అర్ధరాత్రి 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్ ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా దాడి చేసింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడితో విరుచుకుపడింది. దీంతో ప్రస్తుతం భారత్– పాకిస్థాన్ మధ్య టెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ నిర్వహించడం కష్టమేనని, విదేశీ ప్లేయర్లను తమతమ క్రికెట్ బోర్డులు వెనక్కి రమ్మంటాయేమో? అని అభిమానుల్లో సందేహాలు తలెత్తుతున్నాయి. దీనిపై బీసీసీఐ స్పందించింది. ఈ సందేహాలపై క్లారిటీ ఇచ్చింది. దేశంలోని ప్రస్తుత పరిస్థితులను బీసీసీఐ గమనిస్తుందని బోర్డు మెంబర్ చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్' ఇంపాక్ట్ ఐపీఎల్?పై ఉండదని స్పష్టం చేశారు. టోర్నీ యథావిధిగా సాగుతుందని బుధవారం ఉదయం వెల్లడించారు. 'ఐపీఎల్ షెడ్యూల్?పై 'ఆపరేషన్ సిందూర్' ప్రభావం లేదు. భారత్?లో ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీకి బ్రేక్ పడే ఛాన్స్ లేదు. పరిస్థితులు కఠినంగా మారితే అప్పుడు నిర్ణయం తీసుకుంటాం. ప్రస్తుతానికైతే అంతా షెడ్యూల్ ప్రకారమే జరుగుతుంది' అని బుధవారం బీసీసీఐ మెంబర్ ఒకరు మీడియాకు చెప్పారు. భారత్ కాకుండా వేరే దేశంలో ఇలాంటి పరిస్థితులు ఎదురైతే, విదేశీ క్రికెట్ బోర్డులు వెంటనే తమ క్రికెటర్లను వెనక్కి పిలిపించుకునేవి. కానీ, భారత్‌లో భద్రతా పరంగా ఇబ్బంది ఉండదని ఆ బోర్డు పెద్దలకు కూడా తెలుసునని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ విషయంపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ స్పందించారు. ఇప్పటివరకు విదేశీ క్రికెటర్లు ఎవరూ తమ భద్రతపై ఆందోళన చెందలేదని పేర్కొన్నారు. కాగా, భారత ఆర్మీ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై యావత్ దేశమంతా భద్రతా దళాలపై ప్రశంసలు కురిపిస్తోంది. దీనిపై క్రికెటర్లు కూడా స్పందించారు.

# అమీర్‌ఖాన్‌తో అల్లు అర్జున్ భేటీ

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అమీర్ ఖాన్‌ను అల్లు అర్జున్ కలిశారు. ముంబయిలోని అమీర్ నివాసానికి వెళ్లిన బన్నీ ఆయనతో కలిసి కొంత సమయం ముచ్చటించారు. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతుండగా.. అభిమానులు వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందేమోనని ఆశిస్తున్నారు. ఇటీవల ఆమిర్‌ఖాన్ మాట్లాడుతూ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహా భారతం' గురించి తెలిపారు. అందులో అగ్ర కథానాయకులు భాగం కానున్నట్లు- చెప్పారు. దీంతో బన్నీ ఈ ప్రాజెక్ట్‌లో నటించనున్నారా అనే సందేహాలు వస్తున్నాయి. ప్రస్తుతం అట్లీ- సినిమాతో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్. ఇందులో ఆయన ద్విపాత్రాభినయంలో నటించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించనున్నారు. దీనికోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థను ఇటీ-వల సంప్రదించారు. ఇందులో హాలీవుడ్ తరహాలో విజువల్స్ ఉండనున్నట్లు- తెలిపారు.






# ఓటీటీలోకి వచ్చేస్తున్న నితిన్ రాబిన్‌హుడ్

'సంక్రాంతి వస్తున్నాం', తదితర చిత్రాలను ఒకే సమయంలో అటు ఛానల్‌లో, ఇటు ఓటీటీలోకి తీసుకొచ్చింది 'జీ 5' సంస్థ. ఇప్పుడు 'రాబిన్‌హుడ్' విషయంలోనూ అదే ఫాలో అవుతోంది. మే 10న సాయంత్రం 6 గంటలకు ఈ సినిమా 'జీ తెలుగు' ఛానల్‌లో ప్రసారం కానుందని సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల తెరకెక్కించిన చిత్రం 'రాబిన్‌హుడ్'. ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాతోనే తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. మార్చి 28న థియేటర్లలో విడుదలైంది సినిమా. రామ్ అలియాస్ రాబిన్‌హుడ్ (నితిన్) ఎవరూ లేని అనాథ. తనలాంటి తోటి పిల్లలతో కలిసి ఓ అనాథ శరణాలయంలో ఆశ్రయం పొందుతుంటాడు. ఆకలి, అవసరాల కోసం నేరాలబాట పట్టిన రామ్.. తెలివిగా చోరీలు చేస్తూ అనాథ శరణాలయాలకు అండగా నిలుస్తుంటాడు. పెరిగి పెద్దయ్యాక కూడా అదే బాటలో అతడి ప్రయాణం కొనసాగుతుంది. బంగారం చోరీ కేసులో ఐపీఎస్ అధికారి విక్టర్ వర్గీస్ (షైన్ టామ్ చాకో) చేతికి చిక్కినట్లే చిక్కి త్రుటిలో తప్పించుకున్న రామ్, కొన్నాళ్ల తర్వాత నేరాలబాట వీడి ఉద్యోగం చేయాలనుకుంటాడు. అలా జాన్ సున్నిపెంట అలియాస్ జాన్ స్నో (రాజేంద్రప్రసాద్) నడుపుతున్న ఇండియాస్ నంబర్‌వన్ సెక్యూరిటీ- ఏజెన్సీలో చేరి, ఆస్ట్రేలియా నుంచి వచ్చిన నీరా వాసుదేవ్ (శ్రీలీ) రక్షణ బాధ్యతల కోసం రంగంలోకి దిగుతాడు. అసలు ఎవరీ నీరా వాసుదేవ్? ఆమె ఇండియాకి ఎందుకొచ్చింది?అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం చేస్తున్న డ్రగ్ మాఫియా ఆమెని ఎందుకు టార్గెట్ చేసింది?అపాయంలోఉన్న నీరా వాసుదేవ్‌కి రామ్ రక్షణ కల్పించాడా లేదా?అనేది మిగతా కథ.



## మెగా కోడలు ఇంటికే పరిమితమా!


మెగా కోడలు లావణ్య త్రిపాఠి పెళ్లైన తర్వాత వెండి తెరపై మెరిసింది లేదు. బుల్లి తెరపై ఓటీటీ సిరీస్ ల ద్వారా అలరించింది తప్ప పెద్ద తెర ప్రేక్షకులకు మాత్రం దూరంగానే ఉంది. వరుణ్ తేజ్ తో లావణ్య వివాహం 2023 నవంబర్ లో జరిగింది. అప్పటి నుంచి ఇప్పటివరకూ ఒక్క సినిమా కూడా చేయలేదు. పెళ్లికి ముందు %-%హ్యాపీ బర్త్ డే%-% సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అటుపై తెరకే దూరమైంది. తాజాగా లావణ్య గర్భం దాల్చిన విషయాన్ని అధికారికంగా వెల్లడించిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది పండంటి పాపాయికి జన్మనివ్వనుంది. మరి ఇలాంటి పరిస్థితుల్లో లావణ్య కెరీర్ కంటున్యూ అవుతుందా? అంటే అతి కష్టమనే ఫిలిం సర్కిల్స్ లో చర్చకొస్తుంది. బేసిక్ గా లావణ్య సినిమాల విషయంలో ఆచి తూచి వ్యవహరిస్తుంది. కెరీర్ ఆరంభం నుంచి గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటూ డీసెంట్ రోల్స్ మాత్రమే చేసుకుంటూ వచ్చింది. ఈ క్రమంలో చాలా ఫ్లాప్ లు ఎదురైనా ఎక్కడా నిబంధన అతిక్రమించకుండా పని చేసుకుంటూ వచ్చింది. లావణ్య తల్లిదండ్రులు అన్నలు..వదినలు కుటుంబమంతా లాయర్లు...జడ్జ్ లు. చిన్నప్పటి నుంచి ఎంతో క్రమశిక్షణ. ఇప్పటికీ అదే క్రమ శిక్షణతో ముందుకెళ్తుంది. మెగా ఫ్యామిలీ ఇంట కోడైలన తర్వాత మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తుంది. వివాహం తర్వాత దాదాపు ఇంటికే పరిమితమైంది. కానీ వివాహానికి ముందు కమిట్ అయిన కొన్ని సినిమాలు మాత్రం అనివార్య కారణాలతో ఇప్పటికీ రిలీజ్ కాలేదు. తమిళ్ లో %-%తానల్%-% అనే సినిమా చేస్తుంది. ఈ సినిమా ఎట్టకేలకు చిత్రీకరణ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ స్టేజ్ లో ఉంది. అలాగే %-%సతీ లీలావతి%-% అనే మరో చిత్రం కూడా చేస్తోంది. ఈ రెండు సినిమాల రిలీజ్ అనంతరం లావణ్య కెరీర్ కంటున్యూ అవుతుందా? లేదా? అన్నది క్లారిటీ వస్తుందని సన్నిహిత వర్గాల సమాచారం.

## ఇవానాతో యంగ్ హీరో లిప్ కిస్!

యంగ్ హీరో శ్రీవిష్ణు సినిమాలంటే ఎలా ఉంటాయో చెప్పాల్సిన పనిలేదు. ఆయన అన్నీ డిసెంట్ సినిమా లు..పాత్రలే పోషిస్తుంటాడు. హీరోయిన్లతో రొమాంటిక్ సన్నివేశాలు...పెదవి ముద్దులు...ఇంటిమేట్ సన్నివేశాలు లాంటివి ఉండవు. కథని నమ్మి సినిమా చేస్తాడు తప్ప అందులో అసభ్యత కోరుకోడు. ఇప్పటి వరకూ శ్రీవిష్ణు సినిమాలు చూస్తే ఈ సంగతి క్లియర్ గా అర్ధమవుతుంది. అయితే 'సింగిల్' సినిమా కోసం శ్రీవిష్ణు రూల్స్ బ్రేక్ చేసినట్లు వినిపిస్తుంది. శ్రీవిష్ణు హీరోగా 'సింగిల్' చిత్రం తెరకెక్కిన సంగతి తెలిసిందే. ఇందులో ఇవానా, కేతిక శర్మ నాయికలుగా నటించారు. ఆద్యంతం వినో దాత్మకంగా తెరకెక్కించిన చిత్రమిది. అయితే ఇందులో కొన్ని రొమాంటిక్ సన్నివేశాలకు దర్శకుడు ఛాన్స్ తీసుకన్నాడట. దీనిలో భాగంగా ఓ సన్నివేశంలో ఇవానా- శ్రీవిష్ణు మధ్య గాఢమైన పెదవి ముద్దు సన్ని వేశం ఒకటుందట.

అక్కడ సీన్ డిమాండ్ చేయడంతో ఈ ముద్దు సన్నివేశం పెట్టినట్లు వినిపిస్తుంది. ఇదే నిజమైతే థియేటర్లో కాక మామూలుగా ఉండదు. ఎందుకంటే ఆ ముద్దు సన్నివేశలో నటించింది ఇవానా? ఆమెకు టాలీవుడ్ లో మంచి క్రేజ్ ఉంది. ఇవానా అంటే తెలుగు కుర్రాళ్లు అసాధారణమైన అభిమానం చూపిస్తారు. 'లవ్ టుడే' అనే డబ్బింగ్ సినిమాతోనే ఈ రేంజ్ లో ఫాలోయింగ్ ఏర్పడింది. అందులో డబుల్ మీనింగ్ డైలాగులు... బూతు సంభాషణలతో అమ్మడు బాగా దగ్గరైంది. అలాంటి బ్యూటీ పెదవి ముద్దులో నటించిందంటే? థియేటర్లలో అల్లకల్లోలం జరిగిపోదు. ఇవానాకున్న ఈ ఫాలోయింగ్ని ఎన్ క్యాష్ చేసుకుందామనే దర్శకుడు ఇలా ప్లాన్ చేసాడా? ఏంటి? మరి ఈ ప్రచారంలో నిజమెంతో తెలియాల్సి ఉంది.





# వినోదాత్మక చిత్రం సింగిల్

## నవ్వించడం కష్టమన్న నటి కేతిక శర్మ

'ఆద్యంతం వినోదంతో నిండిన సినిమా 'సింగిల్'. ఈ చిత్రం చూస్తున్నంత సేపు మనస్ఫూర్తిగా నవ్వుకుంటూనే ఉంటారని అంటోంది నటి కేతిక శర్మ. శ్రీవిష్ణు జంటగా నటించిన ఈ చిత్రాన్ని కార్తీక్ రాజు తెరకెక్కించారు. ఇవానా మరో కథానాయిక. ఈ సినిమా ఈనెల 9న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో కేతికహైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది. గీతా ఆర్ట్స్ సంస్థలో చేయాలని ఎప్పటి నుంచో నా కోరిక. అది ఈ సినిమాతో నెరవేరినందుకు ఆనందంగా ఉంది. నేను ఈ కథ వింటున్నంత సేపు నవ్వుతూనే ఉన్నా. ఇది పూర్తిగా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా ముస్తాబైంది. దీంట్లో ప్రేమకథ కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఇందులో నేను పూర్వా అనే పాత్రలో కనిపిస్తాను. తను చాలా ప్రాక్టికల్‌గా ఉండే అమ్మాయి. ఈ కథలో ఎమోషన్ తన పాత్ర ద్వారానే వస్తుంది. ఈ పాత్ర అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుందని తెలిపింది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463